ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 118 బుధవారం 15 - 04 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 118 Wednesday 15 - 04 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది
- అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- లోయర్ ట్యాంక్ బండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఎం
- నియోజకవర్గాల పునర్విభజనవిషయంలో జేపీ కుట్రలు చేస్తోందనివిమర్శ



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 14 :** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన సాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, తదితర నేతలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వాధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం ప్రసంగించారు. పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని విమర్శించారు. గతంలో చేసిన అప్పులు చెల్లిస్తూ తప్పులు సరిదిద్దుతూ పాలన సాగిస్తున్నామని అన్నారు. గత సర్కారు - మిగతా 2 లో

# ఆర్టీసీ సమ్మె వద్దు

- ఆర్టీసీ సమస్యలను పరిష్కరించుకుందామన్న..పొన్నం ప్రభాకర్
- కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న పొన్నం
- 1,134 కారుణ్య నియామకాలను పూర్తి చేశామని వెల్లడి
- పీఆర్సీ పరిశీలనలో ఉందన్న మంత్రి



**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 14 :** ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లడం సరైన నిర్ణయం కాదని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కార్మికుల సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వ బకాయిలైన పీఎఫ్ (రూ. 600 కోట్లు), సీసీఎస్ (రూ. 300 కోట్లు)లను భారీగా తగ్గించామని... 2,978 కొత్త బస్సులను ప్రవేశపెట్టామని తెలిపారు. 1,134 కారుణ్య నియామకాలు పూర్తి చేశామని, కొత్త ఉద్యోగాల భర్తీ తుది దశలో ఉందని వెల్లడించారు. ఇటీవల 2.1% డీఏ అమలు చేశామని, పీఆర్సీ పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల 90కి పైగా డిపోలు లాభాల్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై ఉన్నత స్థాయి కమిటీ అధ్యయనం చేస్తోందని వివరించారు. విలీనం, యూనియన్ల గుర్తింపు మినహా మిగిలిన అన్ని అంశాలపై చర్చలకు తన తలుపులు ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులు సమ్మె ఆలోచన విరమించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం 'సంస్థ పరిరక్షణ-ఉద్యోగుల సంక్షేమం-ప్రయాణికుల సౌలభ్యం' అనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. తమ డిమాండ్లు - మిగతా 2 లో




# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ

- కేటీఆర్ కీలక ప్రకటన
- ఏప్రిల్ 20న కేసీఆర్ అధ్యక్షతన జగిత్యాలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడి
- ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించబోతున్నట్టు ప్రకటన
- మే, జూన్ నెలల్లో ప్రత్యక్ష పోరాటాలను ప్రారంభించనున్నట్టు వెల్లడి

# 70 సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం

- తెలంగాణ మంత్రి పొంగులేటీ శ్రీనివాసరెడ్డి
- విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న పొంగులేటి
- ప్రత్యేక కల్లూరు నియోజకవర్గం ఏర్పాటు డీలిమిటేషన్ పై ఆధారపడి ఉంటుందని వ్యాఖ్య




**వార్త సంధ్య, హైదరాబాద్, ఏప్రిల్ 14 :** రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం, కల్లూరు మండలం చెన్నూరులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... మొదటి విడతలో 70 నియోజకవర్గాల్లో రూ. 200 కోట్లతో ఈ సమీకృత గురుకుల పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు కేవలం శిలాఫలకాలకే పరిమితం కాకుండా, నిర్ణీత సమయంలోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. కల్లూరును ప్రత్యేక నియోజకవర్గంగా మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వం చేపట్టే నియోజకవర్గాల పునర్విభజన సమీకరణలపై ఆధారపడి ఉంటుందని వివరించారు. సత్తుపల్లి ప్రాంతంలో మూడు పెద్ద ఆసుపత్రులు ఏర్పాటు చేయబోతున్నామని, పెండింగ్‌లో ఉన్న ఆసుపత్రుల నిర్మాణాలను పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఆర్థిక సవాళ్లు ఎదురైనా రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 బోనస్ వంటి పథకాలకు, విద్య, వైద్యానికి తమ - మిగతా 2 లో

# అమెరికాలో భూప్రకంపనలు

- ఇళ్ల నుంచి పరుగులు తీసిన ప్రజలు
- అమెరికాలోని నెవాడా రాష్ట్రంలో బలమైన భూకంపం
- రిక్టర్ స్కేలుపై 5.7గా నమోదైన తీవ్రత
- సిల్వర్ స్ప్రింగ్స్ సమీపంలో భూకంప కేంద్రం





# 20 ఏళ్లు వర్సెస్ 5 ఏళ్లు




- అమెరికా ఇరాన్ ల అణు చర్చల్లో వీడని చిక్కుముడి"
- అణు కార్యక్రమాలపై 20 ఏళ్ల నిషేధానికి అమెరికా ప్రతిపాదన
- 5 ఏళ్ల వరకైతే ఓకే అంటూ అంగీకారం తెలిపిన ఇరాన్
- పశ్చిమాసియాలో పెరుగుతున్న యుద్ధ వాతావరణం

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి

- ఏపీలోని అన్ని పార్టీలకు సీఎం చంద్రబాబు లేఖ
- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కోరుతూ సీఎం చంద్రబాబు లేఖ
- రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు కీలక విజ్ఞప్తి
- 2029 ఎన్నికల నుంచే 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని పిలుపు



**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 14 :** చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన 'నారీ శక్తి వందన్ అధినియం'పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ముందడుగు వేశారు. ఈ చారిత్రక బిల్లుకు సంపూర్ణ మద్దతు కూడగట్టే లక్ష్యంతో ఆయన రాష్ట్రంలోని అన్ని - మిగతా 2 లో




# దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్

- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- అమరావతిలో ప్రారంభమైన దేశంలోని తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలు
- భవిష్యత్తులో ఏఐ, క్వాంటం రంగాలకు అమరావతి హబ్‌గా మారుతుందన్న నిపుణులు
- దేశీయంగా క్వాంటం హార్డ్‌వేర్ తయారీ, ధ్రువీకరణలో ఈ కేంద్రాలు కీలకం
- నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా పూర్తి స్వదేశీ టెక్నాలజీతో ఏర్పాటు

**వార్త సంధ్య, అమరావతి, ఏప్రిల్ 14 :** అద్భుత ఘట్టానికి అమరావతి వేదికైంది. దేశంలోనే తొలి క్యాంటం ఫెర్టిలిటీ సెంటర్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించిందని కొనియడారు. అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని 1ఎస్ ఓపెన్ యాక్సెస్ క్వాంటం ఫెసిలిటీ సహా, మేధా టవర్స్ లోని 1 క్యూ క్వాంటం ఫెసిలిటీని ముఖ్యమంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఎస్ఆర్ఎం నుంచి మేధా టవర్స్‌లోని టెస్ట్‌బెడ్‌ను - మిగతా 2 లో





# ఆంధ్రప్రదేశ్ పోలీసులకు తీపికబురు

- ఇకపై పుట్టినరోజు, పెళ్లిరోజున ప్రత్యేక సెలవు
- అన్ని ర్యాంకుల సిబ్బందికి ఈ సెలవులు వర్తింపజేయాలని డీజీపీ ఆదేశం
- పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనల ప్రక్రియలో మార్పులు
- మే 1 నుంచి పెన్షన్ దరఖాస్తులు ఆన్‌లైన్‌లోనే సమర్పించాలని ఉత్తర్వులు

# 543 నుంచి 850కి పెరగనున్న లోక్ సభ స్థానాలు

- నియోజకవర్గాల పునర్విభజన
- ఈ నెల 16న పార్లమెంటులో పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లులు
- బిల్లులకు సంబంధించి ఎంపీలకు సమాచారం
- రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు సీట్లు పెరిగే అవకాశం



**వార్త సంధ్య, ఢిల్లీ, ఏప్రిల్ 14 :** నియోజకవర్గాల పునర్విభజన బిల్లు ప్రకారం, లోక్ సభ సీట్లు 543 నుంచి 850కు పెరిగే అవకాశం ఉంది. ఈ నెల 16న నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పార్లమెంటరీ వ్యవహారాలశాఖ ఎంపీలకు సమాచారం ఇచ్చింది. బిల్లులకు సంబంధించిన ప్రతులను పంపించింది. పునర్విభజన బిల్లు ప్రకారం రాష్ట్రాల్లో 815 వరకు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశముంది. దీనితో లోక్ సభ స్థానాలు 543 నుంచి 850కి చేరవచ్చని అంచనా ఉంది. లోక్ సభలో బిల్లు ఆమోదం పొందిన తర్వాత కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్స్ కమిషన్‌ను ఏర్పాటు చేసి సీట్ల పెంపు కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసి 2029 ఎన్నికల్లో అమలు చేయాలని భావిస్తోంది. సీట్ల పెంపు తర్వాత దామాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు కూడా పెరుగుతాయి. జనగణన తర్వాత వచ్చిన లెక్కల ఆధారంగా రిజర్వేషన్ ఉంటుంది. అన్ని రాష్ట్రాల్లో సగటున లోక్ సభ, అసెంబ్లీ సీట్లను 50 శాతం పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. - మిగతా 2 లో

# సంపాదకీయం

## కొత్త గాలి



పశ్చిమాసియా మొదలుకొని ప్రపంచం నలుమూలల నుంచీ దుర్వార్తలే వింటున్న అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఇది మరో పిడుగుపాటు. పదహారేళ్లుగా హంగేరిని ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలుతున్న కన్సర్వేటివ్ జాతీయవాది, ప్రధాని విక్టర్ ఒర్బాన్ ఘోరంగా ఓటమిపాలయ్యారు. 199 స్థానాలున్న పార్లమెంటుకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఆయన పార్టీ ఫిడెస్‌కి కేవలం 55 స్థానాలు మాత్రమే రాగా, ఆయన్నుంచి విడిపోయి, మధ్యేవాద మితవాద పక్షం టీసా పార్టీని స్థాపించిన పీటర్ మాజార్‌కు అనూహ్యంగా 138 స్థానాలు లభించాయి. తీవ్ర మితవాద పక్షం అవర్ హోంల్యాండ్‌కు 6 దక్కాయి. తుది ఫలితాలు అధికారికంగా ప్రకటించాల్సివుంది. ఎన్నికల సంఘం మొదలుకొని న్యాయవ్యవస్థ, మీడియా వరకూ అన్నిటినీ అధీనంలోకి తెచ్చుకుని తిరుగులేని అధికారం చలాయిస్తున్న ఒర్బాన్ ఓటమిని ఎవరూ ఊహించలేదు. ఆయనపై ప్రజానీకంలో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని స్వతంత్ర సర్వే సంస్థలు చెప్పినా ఎవరూ నమ్మలేదు. టీసా పార్టీ దాదాపు 6 శాతం పాయింట్ల ఆధిక్యత తెచ్చుకుంటేనే కనీసం సాధారణ మెజారిటీ కూడా అసాధ్యమని కొన్ని మీడియా సంస్థలు చెప్పగా... అధికార పార్టీకన్నా టీసా పది పాయింట్లు వెనకబడివుందని ప్రభుత్వ అనుకూల మీడియా ఢంకా బజాయించింది. ఈ ఎన్నికల సందర్భంగా హంగేరి ఏమాత్రం పొంతనలేని రెండు భిన్న ప్రపంచాలు చూసింది. అధికారపక్షం వైపు మొగ్గే ప్రపంచం ఒర్బాన్ మరో నాలుగేళ్లు ఏలబోతున్నారంటూ మోత మోగించింది. అందులో మీడియా సంస్థలూ, సామాజిక మాధ్యమాలూ, 'సాధారణ పౌరులూ' ఉన్నారు. అటు పీటర్ మజార్‌ను సమర్థించే ప్రపంచం అందుకు భిన్నమైన విశ్లేషణలు చేసింది. ఈ రెండింటిలో ఏదో ఒకటి మాత్రమే 'నిజమైన ప్రపంచం' అయివుంటుందని అందరికీ తెలుసు. సోమవారం ఓట్ల లెక్కింపు తర్వాత 'నకిలీ ప్రపంచం' బట్టబయలైంది. ఒర్బాన్ హంగేరికి మాత్రమే పరిమితమైన సాధారణ నాయకుడు కాదు. ఆయన్ను అధికార పీఠం ఎక్కించిన ఫార్ములా దేశదేశాల నాయకులకూ శిరోధార్యంగా మారింది. సంప్రదాయవాదాన్నీ, జాతీయవాదాన్నీ నెత్తికెత్తుకుని ప్రజల భావోద్వేగాలను ఉచ్ఛస్థితికి తీసుకెళ్లటం ఎలాగో ఒర్బాన్ నేర్పారు. అమెరికాకు మాత్రమే కాదు... ప్రపంచానికంతకూ పెను సమస్యగా మారిన ట్రంప్ ఆయన స్ఫూర్తితోనే మాగా (మళ్లీ అమెరికాను మహోన్నతం చేద్దాం) ఉద్యమానికి అంకురార్పణ చేశారు. ఒర్బాన్‌కు ట్రంప్, పుతిన్ సన్నిహితులు. వారిద్దరి మాదిరే ఈయూతో వైరం. ఒర్బాన్ మార్కు ఏలుబడికి ఇంటా బయటా శత్రువులు అవసరం. వారు ఈయూ, కమ్యూనిస్టులు, వలసదారులు, శతకోటీశ్వరుడు, దాత జార్జి సోరోస్ ఎవరైనా కావొచ్చు. అభద్రతా భావన కూ. విదేశీ బెడదకూ, సమాజంలోని నైతిక పతనానికీ, ఇతరత్రా ప్రమాదాలకూ సర్వరోగ నివారిణి తాను మాత్రమేనని ఒర్బాన్ పదహారేళ్లపాటు నమ్మించగలిగారు. 'సూపర్ మెజారిటీ' వచ్చినా పాలనపై పూర్తిస్థాయి పట్టు సంపాదించటం టీసా పార్టీకి అంత సులభం కాదు. ఎందుకంటే సకల అధికార వ్యవస్థలూ ఒర్బాన్ అనుకూలురతో నిండివున్నాయి. ఆర్థిక సంస్థలూ, అధికార యంత్రాంగం, ఎన్నికల సంఘం, అవినీతి నిరోధక విభాగం వగైరాలన్నీ ఆయన మనుషుల చెప్పుచేతల్లో నడుస్తున్నాయి. ఈయూ నుంచి బయటికొస్తేనే సకల సమస్యలూ పరిష్కారమవుతాయని ఆయన చెప్పిన మాటలు విశ్వసించబట్టే ఆర్థికంగా అధోగతిలోవున్నా జనం నమ్మారు. ఒర్బాన్ అనుకూల వ్యాపార సంస్థలు మాత్రమే లాభార్జనతో కళకళలాడాయి. నిరుద్యోగం పదేళ్ల రికార్డును అధిగమించింది. నిరుడు ఆర్థిక వృద్ధి 0.4 శాతం. కొన్నేళ్లుగా కష్టాల్లోవున్న పోలెండ్ సైతం 3.6 వృద్ధి రేటు సాధించగా... బల్గేరియా, రుమేనియా సైతం మెరుగ్గా ఉన్నాయి. ఇక అవినీతిలో హంగేరిది అగ్రస్థానం. ఇరాన్ శాంతి చర్చలకన్నా ముందు, ఒర్బాన్ గెలుపుకోసం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హంగేరి వెళ్లి ప్రచారం చేశారు. కానీ ఇరాన్ శాంతి చర్చల మాదిరే, ఒర్బాన్ కూడా కుప్పకూలారు. ఆయన ఓటమితో ఈయూ దేశాలు పండగ చేసుకుంటున్నాయి. హంగేరి ప్రజలు తమతోనే ఉన్నారని సంబరపడుతున్నాయి. కానీ అధోగతిలోవున్న హంగేరికి అందరూ ఆపన్న హస్తం అందించటం అత్యవసరం.

# దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్



**మొదటిపేజీ తరువాయి –** సీఎం వర్చువల్‌గా ప్రారంభించారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ, గన్నవరం మేధా టవర్స్‌లో 2 వేర్వేరు క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్స్ ఏర్పాటయ్యాయి. టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్, డీఆర్డీఓ లాంటి సంస్థలు సహకారంతో క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీలు ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా, ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగంలోని పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఏపీలోని వివిధ యూనివర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా దాదాపు 1.5 లక్షల మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ఈ రెండు క్వాంటం టెస్ట్ బెడ్స్ ద్వారా క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను పరీక్షించేలా సదుపాయమని సీఎం అన్నారు. ఈ రెండు కంప్యూటర్ల ఆవిష్కరణతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రం ఏపీ అని వెల్లడించారు. వీటితో క్వాంటం కంప్యూటర్ హార్డ్‌వేర్‌ను పరీక్షించి సర్టిఫై చేసే సామర్థ్యాన్ని అమరావతి క్వాంటం వ్యాలీ సమకూర్చుకుందని తెలిపారు. ఈ రెండు చోట్లా మైనస్ 273 సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రతలో పనిచేసే క్వాంటం కంప్యూటర్ టెస్ట్ బెడ్‌లు ఏర్పాటు చేశారు. క్వాంటం కంప్యూటర్ ఉపకరణాల తయారు చేసే కంపెనీలు, పరిశోధకులు, విద్యార్థులు, నిపుణులకు క్వాంటం టెస్ట్ బెడ్స్ ఉపయోగపడేలా ఉంటాయని వెల్లడించారు.

**డిసెంబరు నుంచి క్వాంటం వ్యాలీ ప్రారంభం:** రాష్ట్రంలోని 45 లక్షల మందిని ఏఐ, క్వాంటం, వైజర్ డేటా సెక్యూరిటీలో నిపుణులుగా మారుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సాంకేతికతను అనుసరించటం కాకుండా దానిని ఆవిష్కరించే స్థాయికి ఏపీ ఎదిగేలా ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. ప్రతీ పౌరుడికీ ఏఐ లాంటి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. డిసెంబరు నుంచి అమరావతిలో క్వాంటం వ్యాలీ కూడా ప్రారంభం అవుతుందని తెలిపారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్‌తో పాటు ప్రతీ 1000 మందికి ఒక స్టార్టప్‌ను తీసుకురావాలని ఆలోచన చేస్తున్నట్లు సీఎం వెల్లడించారు. ఆర్టీఐహెచ్ ద్వారా స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను ప్రోత్సహిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. ఐఐటీ చెన్నై, ఐబీఎం సంస్థల భాగస్వామ్యంతో లక్షలాది మందిని క్వాంటం రంగంలో నిపుణులుగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టంచేశారు. కొత్త సంస్థలు, నైపుణ్యం, క్వాంటం మౌలిక సదుపాయాలతో భవిష్యత్తును నిర్మిస్తున్నామని అన్నారు. ఔషధాల ఆవిష్కరణ, వ్యవసాయ ఉత్పాదకత, రక్షణ పరిశోధన, లాజిస్టిక్స్ లాంటి రంగాల్లో వినూత్న ఆవిష్కరణలు వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా మారే అవకాశం ఉందన్నారు. క్లైమేట్ మోడలింగ్ లాంటి అంశాలను చేపట్టవచ్చునని అభిప్రా యపడ్డారు. క్రయోజనిక్స్, ఫ్యాబ్రికేషన్, యాంప్లిఫైడ్ రీసెర్చ్‌లలో విస్తృతంగా ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ పోలీసులకు తీపికబురు




**మొదటిపేజీ తరువాయి –** విధి నిర్వహణలో నిరంతరం తలమునకలై ఉండే ఏపీ పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక తీపికబురు అందించింది. పండగలు, పబ్బాలకు దూరంగా, కుటుంబ వేడుకలకు హాజరుకాలేక తీవ్రమైన ఒత్తిడితో పనిచేసే సిబ్బందికి ఊరటనిచ్చేలా కీలక నిర్ణయం తీసుకుంది. పోలీసులు తమ వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇచ్చేలా, వారి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం రోజున ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు అన్ని ర్యాంకుల వారికి ఈ నిబంధన వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్ని జిల్లాల ఎస్పీలకు, పోలీస్ విభాగాల అధిపతులకు ఆదేశాలు పంపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తప్ప, సిబ్బంది కోరిన వెంటనే ఈ ప్రత్యేక సెలవును మంజూరు చేయాలని ఆయన స్పష్టంగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, సెలవు మంజూరు చేయడం తప్పనిసరి అని ఆదేశాల్లో పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు తమ కుటుంబ సభ్యులతో గడిపే సమయం చాలా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వారి జీవితంలో ముఖ్యమైన ఈ రెండు రోజుల్లోనైనా కుటుంబంతో సంతోషంగా గడిపేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రత్యేక సెలవుల ద్వారా సిబ్బంది మానసికంగా ఉల్లాసం పొంది, విధుల్లో మరింత ఉత్సాహంగా పాల్గొంటారని ఉన్నతాధికారులు ఆశిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై పోలీస్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**పెన్షనర్లకు కొత్త నిబంధన**

మరోవైపు పదవీ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇప్పటివరకు కొనసాగుతున్న ఫిజికల్ (మాన్యువల్) పద్ధతిలో పెన్షన్ ప్రతిపాదనలను సమర్పించేందుకు ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే అవకాశం కల్పించారు. మే 1వ తేదీ నుంచి రిటైర్డ్ ఉద్యోగులు తప్పనిసరిగా 'నిధి' పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే తమ దరఖాస్తులను సమర్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూశ్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతివ్వండి



**మొదటిపేజీ తరువాయి –** రాజకీయ పార్టీల అధ్యక్షులకు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు మంగళవారం లేఖ రాశారు. రాబోయే 2029 ఎన్నికల నుంచే ఈ రిజర్వేషన్లు అమల్లోకి తీసుకురావాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆకాంక్షను అందరూ కలిసికట్టుగా బలపరచాలని తన లేఖలో చంద్రబాబు గట్టిగా విజ్ఞప్తి చేశారు. ఈ నెల 16న పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిపోతుందని చంద్రబాబు తన లేఖలో అభిప్రాయపడ్డారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. త్వరితగతిన ఈ చారిత్రక చట్టం అమల్లోకి రావాలన్న ఏకాభిప్రాయం కూడా నాడు వ్యక్తమైంది. ఇందులో భాగంగా 2029లో జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లు అమలు కావాలన్న ప్రధాని నరేంద్ర మోదీ గారి ఆకాంక్షకు మనందరం మద్దతు పలుకుదాం" అని ఆయన కోరారు. ఈ అంశం రాజకీయాలకు అతీతమైనదని, దేశ గౌరవానికి సంబంధించిన విషయమని చంద్రబాబు స్పష్టం చేశారు. "మహిళా రిజర్వేషన్ పై అంతా ఒకే స్వరం వినిపించాలని ఆడబిడ్డల తరుపున బాధ్యతతో ఈ లేఖ రాస్తున్నాను. మన ఇంటి ఆడబిడ్డలను, మన దేశ మహిళలను గౌరవించుకునే ఈ అవకాశాన్ని మనందరం అదృష్టంగా భావిద్దాం. ఈ పవిత్ర ఘట్టంలో భాగస్వామి అయ్యే సందర్భాన్ని ఎవరూ వదులుకోవద్దు" అని ఆయన హితవు పలికారు. ప్రతీ పార్టీ, ప్రతీ ఎంపీ ఈ చారిత్రాత్మక నిర్ణయంలో తమదైన ముద్ర వేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వంలో, పరిపాలనలో, చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరిగినప్పుడే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని తాను బలంగా విశ్వసిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. 'నారీ శక్తి వందన్ అధినియమ్' కేవలం మహిళా సాధికారతకే కాకుండా, యావత్ దేశ ఉన్నతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. భరతమాతను పూజించే మన దేశంలో, నారీ శక్తికి వందనం పలికే ఈ గొప్ప క్షణాలకు 140 కోట్ల మంది భారతీయులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని చేకూర్చడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రధాని మోదీని, కేంద్ర ప్రభుత్వాన్ని సమష్టిగా బలపరచాలని చంద్రబాబు తన లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసింది



**మొదటిపేజీ తరువాయి –** పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోందని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**పేదలకు నాణ్యమైన విద్య కోసం :** సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ, అంబేడ్కర్ దేశానికి రెండు కళ్ల లాంటివారని కొనియాడారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారని, బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారని పేర్కొన్నారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టామని, తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని, పదేళ్ల విధ్వంసం వందేళ్ల నష్టానికి దారి తీసిందని వెల్లడించారు.

**తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టం :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందిందని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారని, దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో దామాషా ప్రకారం 50 శాతం సీట్లు పెంచుతా మన్నారని తెలిపారు. కేంద్రం ఆదేశాలు పాటించి జనాభా నియంత్రణ పాటిస్తే నష్టం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రానికి తీరని నష్టంపై అభ్యంతరం లేవనెత్తామని స్పష్టం చేశారు.

**దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర :** కేంద్ర నిబంధనలు పాటిస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తారా సీఎం ప్రశ్నించారు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు పెంచుకోవడంపై పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని అంబేడ్కర్ చెప్పారని, రాజ్యాధికారం సాధించాలంటే సీట్ల సంఖ్య పెరగాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాలపై రాజకీయ కుట్ర జరుగుతోందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేసి చూపిన రాష్ట్రం తెలంగాణ అని, జనగణనతో పాటు కులగణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వివరించారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాట కార్యాచరణ



**మొదటిపేజీ తరువాయి –** వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ తన భవిష్యత్ కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాబోయే పోరాటాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 20న జగిత్యాలలో నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరుకా నున్నారని కేటీఆర్ తెలిపారు. అనంతరం ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చబోతున్నట్టు వెల్లడించారు. మే, జూన్ నెలల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యలపై తొలుత దృష్టి సారించబోతున్నట్లు స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన డిక్లరేషన్లను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. ఏయే ప్రాంతాల్లో ఏయే హామీలు ఇచ్చారో, తిరిగి అదే ప్రాంతాల్లో సభలు పెట్టి ప్రజలకు వాస్తవాలను వివరిస్తామని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయాల కోసమే వాడుకుందని మండిపడ్డారు. అంబేద్కర్ పార్లమెంటుకు వెళ్లకుండా అడ్డుకోవడమే కాకుండా, ఆయనకు భారతరత్న ఇవ్వడంలోనూ, పార్లమెంటులో ఫొటో పెట్టడంలోనూ కాంగ్రెస్ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా గేట్లు వేస్తే, తాము హెచ్చరించిన తర్వాతే గేట్లు తెరుచుకున్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలు మోసపో యారని, వెయ్యికి పైగా గురుకులాల్లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అరాచక పాలనపై బీఆర్ఎస్ గట్టిగా నిలదీస్తుందని అన్నారు.

# 20 ఏళ్లు వర్సెస్ 5 ఏళ్లు



**మొదటిపేజీ తరువాయి –** పాకిస్థాన్ వేదికగా అమెరికా, ఇరాన్ ల మధ్య జరిగిన శాంతి చర్చలు విఫలమైన సంగతి తెలిసిందే. దాదాపు 21 గంటల పాటు జరిగిన ఈ సుదీర్ఘ చర్చలు అర్ధాంతరంగా ముగియడానికి ఓ కీలక అంశంపై ఇరు దేశాలు పట్టుబట్టడమే కారణమని సమాచారం. ఇరాన్ అణు కార్యకలాపాలపై ఆంక్షల విషయంలో ఇరుదేశాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తోంది. ఇరాన్ యురేనియంను శుద్ధి చేసే కార్యక్రమాన్ని కనీసం 20 ఏళ్ల పాటు నిలిపివేయాలని అమెరికా పట్టుబట్టింది. అయితే, ఇరాన్ దీనికి ససేమిరా అంది. గరిష్ఠంగా ఐదేళ్ల కాలపరిమితికి మాత్రమే తాము ఒప్పుకోగలమని, ఆ తర్వాత తమ అణు అవసరాల దృష్ట్యా సమీక్షించుకుంటామని స్పష్టం చేసింది. ఈ 15 ఏళ్ల వ్యత్యాసమే చర్చలు విఫలం కావడానికి ప్రధాన కారణమైందని అధికార వర్గాల సమాచారం. చర్చలు విఫలమైన వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ మొండి వైఖరి వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపిస్తూ హార్మూజ్ జలసంధిలో నౌకాదళ దిగ్బంధనానికి ఆదేశించారు. సుమారు 15 యుద్ధనౌకలతో ఈ ప్రాంతాన్ని చుట్టుముట్టిన అమెరికా, ఇరాన్ నౌకాశ్రయాల నుంచి జరిగే రాకపోకలను పూర్తిగా నిలిపివేసింది. ప్రస్తుతం ఇరాన్‌లో ఉన్న యురేనియం నిల్వలను కూడా దేశం దాటించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది.

# అమెరికాలో భూప్రకంపనలు



**మొదటిపేజీ తరువాయి –** అమెరికాలోని నెవాడా రాష్ట్రంలో నిన్న సాయంత్రం భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.7గా నమోదైనట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యూఎస్‌జీఎస్) వెల్లడించింది. సిల్వర్ స్ప్రింగ్స్ సమీపంలో చోటుచేసుకున్న ఈ ఘటనలో ఇప్పటివరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు అధికారిక సమాచారం లేదు. నెవాడాలోని సిల్వర్ స్ప్రింగ్స్‌కు ఆగ్నేయంగా సుమారు 20 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. భూమికి సుమారు 9 నుంచి 10 కిలోమీటర్ల లోతులోనే ప్రకంపనలు రావడంతో దీని ప్రభావం ఎక్కువగా కనిపించింది. భూకంపం కారణంగా రెనో, కార్సన్ సిటీ వంటి నగరాల్లోని భవనాలు స్వల్పంగా కంపించాయి. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ప్రస్తుతం అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ తాజా వివరాలను సేకరిస్తున్నారు.

# ఆర్టీసీ సమ్మె వద్దు

**మొదటిపేజీ తరువాయి –** నెరవేరని పక్షంలో ఏప్రిల్ 22వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్లు ఆర్టీసీ జేఏసీ నిన్న ప్రకటించింది. 21వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ బస్సులు నిలిపి వేస్తామని స్పష్టం చేసింది. 22వ తేదీ తెల్లవారుజాము నుంచి సమ్మెలోకి వెళ్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే మంత్రి స్పందించారు.

## 70 సమీకృత గురుకుల పాఠశాలలకు శ్రీకారం



**మొదటిపేజీ తరువాయి –** ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, జిల్లా కలెక్టర్ అనుదీప్, అడిషనల్ కలెక్టర్ శ్రీజతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న రాయపూడి నాగముత్యం.




**తిరువూరు,ఏప్రిల్ 14(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం.** తిరువూరు పట్టణ పరిధిలోని స్థానిక బోస్ బొమ్మ సెంటర్ మేఘన హాస్పిటల్ నందు 16వ వార్డు కు చెందిన ధనికొండ నారాయణరావు అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు ఆయనకు అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ అవసరం కాగా తిరువూరు హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ మర్సకట్ల కుమార్ (సీనియర్ న్యాయవాది) నీ ఫోన్లో సంప్రదించారు వెంటనే స్పందించిన కుమార్ గ్రూపు సభ్యులైన నాగ ముత్యం కు తెలపగా క్షణాల వ్యవధిలో హాస్పిటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చెసారు.ఈ కార్యక్రమంలో సమైక్య ప్రెస్ క్లబ్ & హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ లీగల్ అడ్వైజర్ మర్సకట్ల కుమార్, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు వెంపాటి అబ్రహం మణిరత్నం, ప్రెస్ క్లబ్ & హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అధ్యక్షులు మద్దిబోయిన నరేష్, గ్రూపు సభ్యులు మర్సకట్ల శ్రావణ్ కుమార్, కామెడీ స్టార్ ఫజల్ భాయ్, మాదాసు టైటాస్, సింగపోగు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే క్షణాల వ్యవధిలో హాస్పటల్ కి వచ్చి బ్లడ్ డొనేట్ చేసిన చిన్నా కి నారాయణరావు కుటుంబ సభ్యులు మరియు హాస్పిటల్ డాక్టర్ మురళీకృష్ణ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జై భీం సోదరులు జై స్వరాజ్ అనాలి!

**జై స్వరాజ్ పార్టీతోనే ప్రజల ఆకాంక్షలకు పరిష్కారం సాధ్యం**

**అంబేడ్కర్ జయంతి వేడుకల్లో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ**



**హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) ఏప్రిల్ 14 :** అంబేద్కర్ వారసులు జై స్వరాజ్ అని నినదించాల్సిన సమయం ఆసన్నమైందని, జై స్వరాజ్ పార్టీతోనే సగటు భారతీయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, అంబేద్కర్ జయంతి సందర్భంగా జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు నేటి పాలకులు పూర్తిగా విస్మరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో సమానత్వం, సామాజిక న్యాయం, స్వాభిమాన జీవనం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ఇప్పటికీ అసంపూర్ణంగానే ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీలు, దళితులు, అణగారిన వర్గాలు ఇంకా అన్యాయానికి గురవుతూనే ఉన్నాయని విమర్శించారు. ఈ పరిస్థితులను మార్చాలంటే కేవలం మాటలు కాదు, కార్యాచరణతో ముందుకు వచ్చే రాజకీయ శక్తి అవసరమని, ఆ శక్తి జై స్వరాజ్ పార్టీనే అని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నిజమైన ప్రత్యామ్నాయం జై స్వరాజ్ మాత్రమేనని అన్నారు."జై భీం అన్నది మన ఆత్మగౌరవానికి ప్రతీకడ జై స్వరాజ్ అన్నది మన భవిష్యత్తుకు దారి చూపే నినాదం" అని ఆయన తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, సమాన హక్కులు, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ప్రజలంతా జై స్వరాజ్ పార్టీ జెండా కింద ఐక్యమవ్వాలని కేఎస్ఆర్ గౌడ పిలుపునిచ్చారు.

# వంగాలలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 14(వార్త సంధ్య) :** గుండాల మండలం, వంగాల గ్రామంలోని , గ్రామ సచివాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు గ్రామ పంచాయితీ పాలక వర్గం మరియు గ్రామ ప్రజలు ,ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ చిప్పలపల్లి యాదమ్మ నరసింహ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు , ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రోజు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగివున్నాము అంటే దానికి కారణం అంబేద్కర్ అని, ఆయన అణగారిన వర్గాల కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు, అదే విధంగా ఎంతో గొప్పదైన భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించారని ,ప్రతి ఒక్కరూ రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటూ ,అంబేద్కర్ నీ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు, ఇందులో భాగంగా కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ అనిత , ఉపసర్పంచ్ రాజు,వార్డు మెంబెర్స్ సోమనర్సయ్య ,సోమన్న , సుకన్య,అంగన్వాడీ టీచర్ శ్యామల, ఆశ వర్కర్ అరుణ ,గ్రామ పంచాయితీ మల్టీ పర్పస్ వర్కర్ పరుష రాములు, గ్రామ యువకులు రవిశంకర్, సురేష్, మణి, చిన్నారులు, గ్రామ మహిళలు అందరూ పాల్గొని అంబేద్కర్ కి పుష్పాలతో నివాళులు అర్పించారు

# కూకట్‌పల్లిలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు: విగ్రహాన్ని ఆవిష్కరించిన బండి రమేష్



**వార్తా సంధ్య కూకట్‌పల్లి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 136వ జయంతి వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ టెంపుల్ బస్టాప్ వద్ద కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:అంబేద్కర్ ఏ ఒక్క కులానికో, మతానికో లేదా ప్రాంతానికో పరిమితమైన వ్యక్తి కాదని, ఆయన ప్రపంచం గర్వించదగ్గ గొప్ప మేధావి అని కొనియాడారు.అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చూపిన విశాల దృక్పథం, రచించిన రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.నియోజకవర్గమంతా జై భీమ్ నినాదాలతో మార్మోగింది.

# బాలానగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి : పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు బాలానగర్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు సైబరాబాద్ మున్సిపల్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రేమ కుమార్ మాట్లాడుతూ.. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలోని అసమానతలను తొలగించేందుకు ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలైన సమానత్వం, విద్య, సామాజిక న్యాయం దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని, ముఖ్యంగా యువత ఆయన ఆలోచనలను అందిపుచ్చుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) ఏప్రిల్ 14 :** రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవచ్చని మహాత్మా గాంధీ నిరూపిస్తేడ.దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించవచ్చని నిరూపించింది బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో అంబేద్కర్ పాత్ర అంతే ఉంది దేశానికి రెండు కళ్లు మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్ అంబేద్కర్ ఆలోచనలను ప్రపంచం అనుసరిస్తోంది విద్య ఒక్కటే మన జీవితాలని మారుస్తుందని అంబేద్కర్ నమ్మారు. అంబేద్కర్ ఆలోచనే ప్రజా పాలన విధానం ఆర్టికల్ 3 ద్వారానే సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు తెలంగాణ ఉద్యమంలో బడుగు బలహీన వర్గాలే ముఖ్య పాత్ర పోషించాయి పాటతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన గద్దరన్న పాత్రను మరిచిపోతారని ఎవరైనా అనుకుంటే అది వారి భ్రమనే జయ జయహే తెలంగాణ గీతాన్ని రాసిన అందేశ్రీ మనవాడు కాదా? ఆనాటి పాలనతో పోలిస్తే ఈ ప్రజా ప్రభుత్వంలో దళితులకి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం దళిత బిడ్డ స్పీకర్ గా ఉన్నారని అసెంబ్లీకి రాకుండా ఆయన్ని అవమానిస్తున్నారు దళిత బిడ్డలు ఆర్థిక మంత్రిగా ఉండొద్దా.. ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండొద్దా



దళితులను అవమానపరిచిన వాళ్లను ఒకసారి మైక్ ఇవ్వండి అని దళితుడిని అడిగేలా చేసింది ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో దళిత గిరిజనులకు ప్రాధాన్యత కల్పిస్తున్నాం ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచిన ఘనత ప్రజా ప్రభుత్వానిది కులాల అంతరం తొలగి పోవాలని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం పేదలకు విద్య అందాలన్న అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తున్నాం నాణ్యమైన విద్య అందించాలన్న ఆశయంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకొస్తున్నాం రెండేళ్లల్లో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చాం.. ఇందులో ఎక్కువ దళితులు, గిరిజనులకు ఇచ్చింది వాస్తవం కాదా మీరే ఆలోచించండి 87 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఉద్యోగాలు లభించాయి మేం నిరంతరం పనిచేస్తుంటే.. వెనక నుంచి కొందరు కుట్రలు చేసి, గోతులు తవ్వుతున్నారు గోతులు తవ్వే వారిని ఆ గోతిలోనే పాతిపెట్టే పని మీరు చేయాలి పదేళ్ల విధ్వంసాన్ని సరిచేస్తూ మేం ముందుకు వెళుతున్నాం గత పదేళ్లలో పెద్ద పెద్ద ప్రసంగాలు చేసిన నాయకులు ఒక్కసారైనా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారా ఆలోచించండి ప్రజా పాలనను, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకునే బాధ్యత మనది నియోజకవర్గాల పునర్విభజన విషయంలో బీజేపీ కుట్రలు చేస్తోంది దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే కుట్ర చేస్తున్నారు 50 శాతం ప్రాతిపదికన పెంచుతామని దక్షిణాది రాష్ట్రాల సీట్ల కోటా తగ్గించాలని చూస్తున్నారు దక్షిణాది రాష్ట్రాలలో మహిళలు, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంది ఈ చిన్న లెక్క కేంద్ర మంత్రులుగా ఉన్నవాళ్ళకి తెలియడం లేదా? రాజ్యాధికారం అంతిమ లక్ష్యం అని అంబేద్కర్ చెప్పారు దక్షిణాది రాష్ట్రాల్లో ప్రో రేటా ప్రకారం సీట్ల పెంపు కోసం మనం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది మంచి పనికి మా ప్రభుత్వం ముందుంటుంది ఈ ప్రభుత్వం మీది.. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీది

# రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు...

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ**

**వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు డి.శ్రీధర్ బాబు**

**అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల ద్వారా ఆర్థిక సాధికారత**

**యువతకు ఉపయోగపడే విధంగా స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు**

**అంబేద్కర్ 135వ జయంతి వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14( వార్త సంధ్య) :** రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకలలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ల తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత భారతదేశానికి రాజ్యాంగం రచించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. కుల మతాలకతీతంగా ప్రపంచమే కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని మంత్రి తెలిపారు.అంబేద్కర్ స్ఫూర్తి ముందుకు తీసుకుని వెళ్లే విధంగా మనమంతా పనిచేయాలని అన్నారు. అంబేద్కర్ స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్ తో ఒక హబ్ తేరు చేద్దామని, ఈ నిర్మాణాలకు సంబంధించి అవసరమైన నిధులు తప్పనిసరిగా ప్రభుత్వం తరఫున మంజూరు చేస్తామని, ఈ నాలెడ్జ్ సెంటర్ వల్ల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతీ యువకులకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి ఎన్ని నిధులైన ఖర్చు చేస్తామని మంత్రి తెలిపారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియ ప్రారంభించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 నుంచి 30 కోట్ల రూపాయల వరకు మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద అందించామని మంత్రి తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో తమ నాయకుడు రాహుల్ గాంధీ నిత్యం పనిచేస్తున్నారని, ఆయన ఆదేశాల మేరకు తాము నిరంతరం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే తరాలకు అంబేద్కర్ స్ఫూర్తి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి వర్గానికి తమ హక్కులు తెలియజేసే స్వాతంత్రాన్ని అందించిన రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టామని అన్నారు. దళిత వర్గాల అభ్యున్నతి కోసం గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకొని వచ్చామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎస్సీ సబ్ ప్లాన్ గైడ్ లైన్స్ యథా విధంగా అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అతి గొప్ప ప్రజాస్వామ్య రూపంతో అతి పెద్ద రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ తీర్చిదిద్దారని తెలిపారు. కులాలకు మతాలకు అతీతంగా అందరూ గౌరవించాల్సిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ విప్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలను మోసం చేసే ఆలోచన తనకు ఎప్పుడూ లేదని ప్రభుత్వ విప్ తెలిపారు.అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ 5 కోట్ల నిధులు మంజూరు చేయాలని, దానికి సంబంధించిన ప్రకటన వెంటనే చేయాలని ప్రభుత్వ విప్ మంత్రి ని కోరారు. ప్రకటన చేయడంతో పాటు మరో 15 రోజులలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఐలాండ్ మాదిరి అభివృద్ధి కోటి రూపాయలతో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిందని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు, నిధులను అందిస్తుందని, ఎస్సీ ఎస్టీ కులాల వారికి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను కొనసాగిస్తూ, ఆ దిశగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ప్రభుత్వం ఇస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం.రవీందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి: జిల్లా కలెక్టర్ అంకిత్

**సమానత్వానికి పునాది భారత రాజ్యాంగం: ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా సంధ్య) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ ప్రధాన కూడలిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రజలు స్వయంగా పరిపాలించుకునే విధంగా రాజ్యాంగం అవసరమైందని, దేశ వ్యాప్తంగా అనేక మంది మేధావులలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాత్రమే ఆ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగల వ్యక్తిగా గుర్తించబడినట్లు తెలిపారు. భారత రాజ్యాంగం రూపకల్పనలో ఆయన చేసిన కృషి అపూర్వమని, విద్య, ఆర్థిక, నీటిపారుదల తదితర రంగాలలో ఆయన చూపిన దూరదృష్టి దేశాభివృద్ధికి పునాది అయిందన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు లభించాయని, "ఒక వ్యక్తి ఒక ఓటు" అనే సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని అన్నారు . కుల, మత భేదాలకు అతీతంగా సమానత్వ భావనను నెలకొల్పిన ఆయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు . జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ , విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలిగిన దేశం అయినప్పటికీ భారతదేశం ఐక్యంగా నిలబడటానికి ప్రధాన కారణం రాజ్యాంగమని అన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోలిస్తే



భారత రాజ్యాంగం చాలా తక్కువ సవరణలతోనే సమర్థవంతంగా కొనసాగుతుండటం అంబేద్కర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. సమాజంలో మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సమానంగా జీవించేలా కృషి చేయాలని, అంబేద్కర్ స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్-అలైవ్" (ఆాతీతీఅజవ ాాశ్రీఅజవ) కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రహదారుల భద్రతపై ప్రత్యేకంగా ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగాన్ని తప్పనిసరిగా అనుసరించడం, మద్యపానం చేసి వాహనం నడపకపోవడం, వేగ




నియంత్రణ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణ రక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు సామూహికంగా కృషి చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి శ్రీలత, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్, వైద్యశాఖ అధికారి తుకారాం రాథోడ్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుజాత, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ మద్దెల శివకుమార్, సబ్బారపు మధుసూదన్ రావు, పీక కృష్ణ, కుసపాటి శ్రీనివాస్, కోలపూరి ధర్మరాజు, సలింగటి శ్రీనివాస్, కమిటీ కో-కన్వీనర్లు, సభ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు**

**మహిళా సాధికారతపై నాయకుల ప్రాముఖ్య వ్యాఖ్యలు**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14 (వార్త సంధ్య) :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు కొత్తగూడెం పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, అలాగే బీజేపీ కార్యాలయంలోని అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది, బీజేపీ రాష్ట్ర నాయకులు జి.వి.కె. మనోహర్, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారతదేశాన్ని నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం ద్వారానే స్వేచ్ఛ, సమానత్వం, మానవ హక్కులు సాధ్యమయ్యాయని తెలిపారు. మహిళా సాధికారతకు రాజ్యాంగ పరిరక్షణ కల్పించిన మహానేత అంబేద్కర్ అని గుర్తుచేశారు. హిందూ కోడ్ బిల్లు ద్వారా మహిళల హక్కుల కోసం పోరాడి, ఆ బిల్లు ఆమోదం కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన త్యాగధనుడని వివరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బలగం శ్రీధర్, దురుశెట్టి కుమార్, ఇస్లావత్ బాలకిషోర్, జల్లరపు శ్రీను, రాకేష్, రామారావు, నవీన్, రవీందర్, చిన్ని, కళ్యాణ్, పెద్దిరాజు, మహిళా నాయకురాలు సముద్రాల గాయత్రి తదితరులు, బీజేపీ కార్యకర్తలు మరియు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా "న్యాయ భోజ్" సహపంక్తి భోజనం

**ఐక్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు తోట దేవి ప్రసన్న పిలుపు**

**పాల్గొన్న జిల్లా యువజన అధ్యక్షుడు చీకటి కార్తీక్**




**కొత్తగూడెం కార్పొరేషన్, ఏప్రిల్ 14 (వార్త సంధ్య ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గంలో పలు చోట్ల ఘనంగా వేడుకలు నిర్వహించారు. ముఖ్యంగా బాబు క్యాంప్ ఏరియాలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ రాజ్యాంగ పీఠిక పఠనం అనంతరం వక్తలు సమానత్వం, సామాజిక న్యాయం సాధన కోసం అంబేద్కర్ ఆశయాలపై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తోట దేవి ప్రసన్న మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తదనంతరం కులమత భేదాలు లేకుండా అందరూ కలిసి "న్యాయ భోజ్" పేరుతో సహపంక్తి భోజనం నిర్వహించారు. వృత్తాకారంలో కూర్చుని ఒకే విధంగా భోజనం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఎ కోఆర్డినేటర్, పీసీసీ స్పోక్స్‌పర్సన్ అశోక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్, నాయకులు సుందర్ రాజ్, పురుషోత్తం, సత్యనారాయణ రెడ్డి, మతిన్, శివ, మహేష్, ప్రణవ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, షెడ్యూల్డ్ కులాల నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ చీకటిమామిడి గ్రామంలో భారీ ర్యాలీ



**మునుగోడు: ఏప్రిల్ -14(వార్త సంధ్య):** భారత రాజ్యాంగ నిర్మాత,మహానీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా చీకటిమామిడి గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.సమానత్వం,సామాజిక న్యాయం, విద్యాభివృద్ధి వంటి ఆయన ఆశయాలను సాధించాలనే లక్ష్యంతో గ్రామ ప్రజలు, యువత, మాజీ ప్రజా ప్రతినిధులు ఐక్యంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో అంబేద్కర్ గారి జయంతి వేడుకలను పురస్కరించుకొని ఉదయం నుంచే ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. గ్రామంలోని యువకులు, పెద్దలు కలిసి జై భీమ్ నినాదాలతో ర్యాలీ ప్రారంభించి, మండల కేంద్రం మునుగోడు వరకు భారీగా ప్రదర్శనగా నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న వారు అంబేద్కర్ గారి చిత్రపటాలు, జెండాలు ధరించి ఆయన సేవలను స్మరించుకుంటూ ముందుకు సాగారు.మునుగోడు కేంద్రంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ కూడా ర్యాలీ నిర్వహించి, ప్రజల్లో చైతన్యం కలిగించేలా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగం దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించిందని, ఆయన చూపిన మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి చీకటిమామిడి గ్రామానికి చెందిన చింతల లోకేష్ అధ్యక్షత వహించగా, ఈ ప్రోగ్రాం ని: కోఆర్డినేట్ చేసిన ఘనత మేడి కరుణాకర్ గారికి దక్కుతుంది గ్రామంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.వారి సమన్వయంతో ఈ కార్యక్రమం అత్యంత విజయవంతంగా సాగింది.ఈ వేడుకలో మారగొని అంజయ్య,గౌడ్ ,జీడిమడ్ల భిక్షం,మాజీ ఉపసర్పంచ్ రడం వెంకన్న, ఉద్యోగస్తుల సంఘం పాలకూరి దశరథ :బి ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సింగం సైదులు,ఫీల్డ్ అసిస్టెంట్,గండు లక్ష్మయ్య, ఏరుకొండ రవితేజ,యూత్ ఐకాన్ మరగోని రాజు గౌడ్,ఒగ్గు శేఖర్,జీడిమెట్ల శివరాజు,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బయ్యశంకర్,జీడిమడ్ల జగన్,దేవరాజు ఒగ్గు రమేష్,చింతల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే కింగ్స్ యూత్ సభ్యులు, జై భీమ్ యూత్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ,డాక్టర్ అంబేద్కర్ గారి ఆశయాలు కేవలం జయంతి రోజుకే పరిమితం కాకుండా ప్రతి రోజూ ఆచరణలో ఉండాలని,విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు.యువత ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమాజ సేవలో ముందుండాలని సూచించారు.ఈ విధంగా చీకటిమామిడి గ్రామంలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకలు గ్రామ ప్రజల్లో ఐక్యతను,చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా,మహానీయుని ఆశయాలను మరింత బలంగా ప్రతిబింబించాయి.

## నవసమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ కృషి కార్పొరేటర్ డా. స్వప్న

**రాజ్యాంగ రక్షణ కోసం అందరూ కట్టుబడి ఉండాలి**



**కొత్తగూడెం కార్పొరేషన్, ఏప్రిల్ 14 (వార్త సంధ్య) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా 19వ డివిజన్ చిట్టిరామవరం కేంద్రంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూడ్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో, స్థానిక అంగన్వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ డాక్టర్ స్వప్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి సమసమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ చేసిన కృషి అమోఘమని అన్నారు. రాజ్యాంగం వల్లే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు అన్ని రంగాల్లో అవకాశాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రాజ్యాంగం ద్వారా లభించిన హక్కుల పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సీనియర్ కౌన్సిలర్ గోబ్రియా నాయక్, బీఆర్ఎస్ టౌన్ లీడర్ పూర్ణచందర్, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, తులసి బాయి, అనిల్, ప్రసాద్, కిషన్, బాలు, సక్రాం, రామకృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**బాబాసాహెబ్ ఆశయాలు సమాజానికి దిక్సూచి ఎస్.కె. సాబీర్ పాషా**

**నవసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి**

**రాజ్యాంగ ఫలాలు అందరికీ చేరేలా కృషి చేయాలి - కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్**





**కొత్తగూడెం కార్పొరేషన్, ఏప్రిల్ 14 (వార్త సంధ్య) :** సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు కొత్తగూడెం పట్టణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. పోస్టాఫీస్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నేటి సమాజానికి దిక్సూచి వంటివని, ఆయన చూపిన మార్గంలో నవసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెనుకబడిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన ఫలాలు సమాజంలోని అట్టడుగు వర్గాలందరికీ చేరేలా కృషి చేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ యువత అంబేద్కర్ రాజ్యాంగంపై అవగాహన పెంపొందించుకొని ఆయన ఆశయ సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.

**శేషగిరి భవన్‌లో:** సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో కూడా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, గనిగళ్ల వీరాస్వామి, వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, కే రత్నకుమారి, నేరెళ్ల శ్రీనివాస్, గుమ్మడిల్లి దుర్గయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, కె ధర్మరాజు, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి కందగట్ల సురేందర్



**కొత్తగూడెం కార్పొరేషన్, ఏప్రిల్ 14 ( వార్త సంధ్య) :** పాల్వంచ కేటీపీఎస్ సెంటర్ వద్ద కొనసాగుతున్న విద్యుత్ కార్మికుల సమ్మెకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సంయుక్త జిల్లా కార్యదర్శి కందగట్ల సురేందర్ మద్దతు తెలిపారు. విద్యుత్ కార్మికులకు వేర్వేరు సర్వీస్ రూల్స్ అమలు చేయడం అన్యాయమని, ఆర్టిజన్ కార్మికులకు వెంటనే ఏపీఎస్ఈబీ రూల్స్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అలాగే 2026 వేతన సవరణ, విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ చేయాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం చర్చల ద్వారా వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జేఎన్టీయూ - మూసాపేట్ మార్గంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్: క్షేత్రస్థాయిలో సీపీ పరిశీలన



**వార్తా సంధ్య కూకట్‌పల్లి :** నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధీకరించేందుకు సైబరాబాద్ పోలీస్ విభాగం నడుం బిగించింది. మంగళవారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ట్రాఫిక్ డీసీపీ హర్షవర్ధన, ఏసీపీలతో కలిసి జేఎన్టీయూ జంక్షన్ నుండి మూసాపేట్ వై-జంక్షన్ వరకు రహదారులను కాలినడకన పరిశీలించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జేఎన్టీయూ, కేపీహెచ్‌బీ మరియు మూసాపేట్ ప్రాంతాల్లో నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యలపై అధికారులతో చర్చించారు. వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న బాటిల్ నెక్స్ పాయింట్లు, అడ్డదిడ్డంగా ఉన్న డివైడర్లు మరియు యూ-టర్న్ వద్ద మార్పులు చేయాలని సీపీ ఆదేశించారు.అవసరమైన చోట్ల రోడ్డు కరెక్షన్లు చేపట్టాలని ఇంజనీరింగ్ విభాగాలకు సూచించారు.వాహనదారులు ఇబ్బంది పడకుండా సిగ్నల్ వ్యవస్థను, జంక్షన్ల డిజైన్లను మెరుగుపరచాలని తెలిపారు. స్థానిక కేపీహెచ్‌బీ ఎస్ హెచ్ ఓ మరియు ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ లు నిరంతరం పర్యవేక్షిస్తూ ట్రాఫిక్ సాఫీగా సాగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ, కేపీహెచ్‌బీ లా అండ్ ఆర్డర్ ఎస్ హెచ్ ఓ, ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల ప్రయాణ సమయాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ మార్పులు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించండి

**రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల చిత్తశుద్ధి ప్రదర్శించాలి**

**ఉపాధాయులవి గొంతెమ్మ కోర్కెలుకాదు..సానుకూలంగా స్పందించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

**పీఆర్టీయూ నిరసన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించిన సిపిఐ నేతలు**



**కొత్తగూడెం కార్పొరేషన్, ఏప్రిల్ 14 (వార్త సంధ్య) :** డీఏ, పిఆర్సీ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా డిమాండ్ చేశారు. పీఆర్టీయూ తెలంగాణ ఆధ్వర్యంలో పలు సమస్యల సాధనకై స్థానిక బస్టాండ్ సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్ద చేపట్టిన నిరసన దీక్షా శిబిరాన్ని ఆయన మంగళవారం సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించాలని, 51 శాతం ఫిట్మెంట్‌తో కూడిన పీఆర్సీని ఆలస్యం చేయకుండా ప్రకటించాలని కోరారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న డీఏలను, రిటైర్మెంట్ పొందిన వారికి అందాల్సిన బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సిపిఎస్ విధానానికి స్వస్తి పలికి, పాత పెన్షన్ విధానాన్ని (ఓపిఎస్) పునరుద్ధరించాలని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు 17 శాతం, 13 శాతం హెచ్ఆర్ఏ వర్తింపజేస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులందరికీ మెరుగైన వైద్యం కోసం హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, బ్యాంకు ద్వారా జీతాలు పొందే వారికి బీమా రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు చేస్తున్న ఈ పోరాటం జయప్రదం కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, గనిగళ్ల వీరాస్వామి, వంగ వెంకట్, ఏర్వ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరూ అనుసరించాలి మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్





**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 14(వార్త సంధ్య ) :** దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలో మంగళవారం భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ కొందరి వాడు కాదని, అందరి వాడన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు. దేశంలోని 18 ఏళ్లు నిండిన యువతి యువకులకు, మహిళలకు సార్వజనిత ఓటు హక్కు కల్పించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు షరీఫ్, పీఏసిఎస్ మాజీ డైరెక్టర్ చెలుకల మధు సుధన్ రెడ్డి, నాయకులు కుంబాల రాజు, కమ్మరి శ్రీనివాస్, కుంబాల రవి, బండ హనుమంత్, బండ నర్సింలు, పున్న శివ శంకర్, కాసారం కృష్ణ గౌడ్, షాదుల్, బాయికాడి శివ ప్రభ, షాబోద్దీన్, దబ్బెడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం నరేష్ గౌడ్, గడ్డం సత్యనారాయణ గౌడ్, ముత్తంగారి ఎల్లం, కమ్మరి వెంకటయ్య, బోనగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దళిత రత్న అవార్డుల ప్రదానం



**దుబ్బాక ప్రతినిధి ఏప్రిల్ 14(వార్త సంధ్య ) :** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేటలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ సేవలో విశేష కృషి చేసిన కుంభాల రవి, ఆసముత్యం, ఆస అర్జున్‌లకు “దళిత రత్న” అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ప్రముఖ జర్నలిస్టు నాయకులు ఆస శ్రీరాములు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్, వైస్ చైర్‌పర్సన్ ఆస సులోచన స్వామి, కౌన్సిలర్లు నంద్యాల శ్రీకాంత్, బడుగు రాజు, బండి శ్రీలేఖ, దేవుని రాజు మాజీ జెడ్పిటిసి కడతాల రవీందర్ రెడ్డి, చికోడ్ గ్రామ మాజీ సర్పంచ్ తౌడ శ్రీనివాస్, బండ నర్సింలు, జర్నలిస్ట్ ఆస యాదగిరి, పడాల నరేష్, ఎండి రఫీ, భాగ్యలక్ష్మి, అంబేద్కర్ సంఘం నాయకులు ఆస రవి, ఆస స్వామి, ఆస శరభయ్య తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, సమానత్వం న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక సమానత్వం కోసం పోరాటం నిరంతరం కొనసాగాలని పేర్కొన్నారు. ఈ గౌరవం తమ బాధ్యతను మరింత పెంచిందని అవార్డు గ్రహీతలు తెలిపారు. మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులకు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు, పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

జై భీమ్! భారత రాజ్యాంగం వర్ధిల్లాలి! జై భారత్!

## తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు.



**తిరువూరు,ఏప్రిల్ 14 (వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** తిరువూరు పట్టణం లో గల రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ.కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు మండలంలో ఇంటర్ టాపర్‌గా చీకటి మామిడి యువకుడు రిత్విక్ సంచలనం విజయం



**మునుగోడు :ఏప్రిల్ -14 ( వార్త సంధ్య):** ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలు మునుగోడు మండలానికి ఆనందాన్ని,గర్వాన్ని తెచ్చిపెట్టాయి.ఈ ఫలితాలలో మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి టాపర్‌గా నిలిచిన విద్యార్థి పాలకూరి రిత్విక్. చీకటిమామిడి గ్రామానికి చెందిన ఈ యువ ప్రతిభ,తన కృషి,పట్టుదల,నియమిత చదువు ద్వారా ఈ గొప్ప విజయాన్ని అందుకున్నాడు.రిత్విక్ తండ్రి రమేష్ గారి మార్గదర్శకత్వం,కుటుంబ సభ్యుల సహకారం, గురువుల ప్రోత్సాహం అతని విజయంలో కీలక పాత్ర పోషించాయి. నల్లగొండలోని నారాయణ కాలేజీలో చదువుతూ,తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్దేశించుకొని నిరంతరం శ్రమిస్తూ ఈ అద్భుత ఫలితాన్ని సాధించాడు.గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చినప్పటికీ, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని రిత్విక్ తన విజయంతో నిరూపించాడు.అతని ఈ విజయం చీకటిమామిడి గ్రామానికి మాత్రమే కాకుండా మొత్తం మునుగోడు మండలానికి గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు, బంధుమిత్రులు అందరూ రిత్విక్‌ను ఘనంగా అభినందిస్తూ,భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదిస్తున్నారు.ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని,మరెందరో విద్యార్థులు రిత్విక్‌ను ఆదర్శంగా తీసుకుని చదువులో ముందుకు సాగాలని ఆశిస్తున్నారు.మునుగోడు మండలం లో చీకటిమామిడి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన రిత్విక్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ,అతని భవిష్యత్తు మరింత వెలుగులు నింపాలని కోరుకుంటున్నారు.

## ఖమ్మం కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కూరపాటి ఉదయ్ సుమన్

**మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నియామక పత్రం స్వీకరణ**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (వార్త సంధ్య) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపీసిసి) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఖమ్మం కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కూరపాటి ఉదయ్ సుమన్ నియామక పత్రాన్ని స్వీకరించారు. స్థానిక సంజీవరెడ్డి భవన్‌లో నిర్వహించిన పదవీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆయన అధికారికంగా బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యేలు మాలోతు రామదాసు నాయక్, మట్టా రాగమయి దయానంద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, పోట్ల నాగేశ్వరరావు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మహమ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతపై దృష్టి పెట్టాలి: డీటీ రఘునందన్



**మునుగోడు: ఏప్రిల్- 14(వార్త సంధ్య) :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్యాడీ క్లీనర్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా మిల్లులకు నాణ్యమైన ధాన్యం చేరుతుందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డీటీ మాచన రఘునందన్ తెలిపారు. మంగళవారం మునుగోడులోని మల్లికార్జున రైస్ మిల్లులో ఆయన ధాన్యం సేకరణ కేంద్రాల బాధ్యులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వడ్ల సేకరణ ఒక యజ్ఞంలాంటిదని,అందరూ అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యంలో తేమ శాతం, తాలు శాతం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా 3000 మందికి మజ్జిగ పంపిణీ చేసిన జక్కిడి రఘువీర్ రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా, ఎల్.బి.నగర్ రింగ్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహం వద్ద జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 3000 మందికి చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, ఎల్.బి.నగర్ భారాస పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన సమానత్వం, సేవా భావం ప్రతి ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందని అన్నారు. అదే స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. వేసవి తీవ్రతలో ప్రజలకు చల్లని మజ్జిగ అందించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన గంట సతీష్ కుమార్, ఉంద్రాతి రవి, దేరంగుల క్రాంతి కుమార్ మరియు వారి మిత్రబృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తమిళనాడు రాణిపేట్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వాహించినలిటీ.పీ.సీ.సీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 14:** తమిళనాడు ఎన్నికలను పురస్కరించుకొని ఆ రాష్ట్రంలోని రాణిపేట్ జిల్లాలోని శోలింగర్, ఆర్కాట్ నియోజకవర్గాలలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. డీఎంకే నేతృత్వంలోని కూటమి ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 14:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన తెలంగాణ మాల మాదిగల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు , తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ,తెలంగాణ స్టడీ ఫోరం రాష్ట్రఉపాధ్యక్షులు ,కంఠం సైదులు జయంతి వేడుకల్లో పాల్గొని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన సేవలు చీర స్మరణీయమని బడుగు బలహీన వర్గాలను అక్కున చేర్చుకుని వారిని ఉన్నత స్థాయికి చేరే విధంగా రాజ్యాంగంలో రాశారు అని తెలిపారు ఆయన రాసిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు కల్పించడంతోటే రాజకీయ నాయకులు రాజ్యాన్ని ఏలుతున్నారు ఈ రిజర్వేషన్లు లేకపోతే ఎదగలేక పోతుండే వారు, కుల మతాలకు అతీతంగా రిజర్వేషన్లు కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆయన స్మరించుకోవాల్సిందే అని కంఠం సైదులు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేష్, శంకర్ చవాన్, కుమారస్వామి యాదవ్, రఘు, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

RNI TGTEL/25/A5065
vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



# ప్రజా సంక్షేమమే లక్ష్యం-ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి...

**రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు**

**మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం తో 10 వేల కోట్ల ఆదా**

**ఇందిరమ్మ ఇండ్ల కోసం డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు**

**మహిళా సాధికారత లక్ష్యంగా వీ హబ్ ప్రారంభం**

**శివ కిరణ్ గార్డెన్స్ లో పలు సంక్షేమ కార్యక్రమాల లబ్ధిదారులకు వివిధ పథకాలను పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు**




**మంథని, ఏప్రిల్-14( వార్త సంధ్య) :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంగళవారం రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని లోని శివ కిరణ్ గార్డెన్స్ లో మంథని నియోజకవర్గ పరిధిలోని సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ, అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు, గ్యాస్ స్టౌ పంపిణీ , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో మహాలక్ష్మి పథకం క్రింద డిసెంబర్ 9 నుంచి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రారంభించామని, ఇప్పటి వరకు 290 కోట్ల పైగా జీరో టికెట్స్ మహిళలకు జారీ చేయడం జరిగిందని, మహిళలు 10 వేల కోట్లకు పైగా డబ్బులు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆధార్ చేసుకున్నారని మంత్రి తెలిపారు. మంథని డిపో నుంచి మహిళలు చేసిన ఉచిత ప్రయాణాల వల్ల దాదాపు 67 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు. నేడు అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్, గ్యాస్ స్టవ్ లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. సెల్ ఫోన్ ద్వారా సాంకేతికతంగా మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్ణీత కాలంలో పనులు పూర్తయ్యే విధంగా కలెక్టర్ ప్రత్యేకత చూపాలని మంత్రి సూచించారు. మే నెల తర్వాత మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇండ్లు చేరుతాయని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఎవరైనా రూపాయి వసూలు చేయాలని చూస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కు బిల్లులు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని, ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపు చేయడం జరుగుతుందని, ఎటువంటి సిఫార్సు నడువదని ఎవరికి ఇవ్వవద్దని మంత్రి పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరమే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. నిరుద్యోగ యువత కోసం గ్రూప్ 1 , గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, పోలీస్ , విద్యా,వైద్య, ఇంజనీరింగ్, సంక్షేమ శాఖలో వివిధ పరీక్షలు విజయవంతంగా నిర్వహించి 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకుల హయాంలో వడ్డీ లేని రుణాల కింద మహిళా సంఘాలకు ఒక్క రూపాయి కూడా రాలేదని, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రెగ్యులర్గా మహిళా సంఘాలకు వడ్డీ సొమ్ము పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా నేడు పెద్దపల్లి లో వీ-హబ్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. పిల్లలకు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలతో చదువుకోవాలనే లక్ష్యంతో అడవి సోమనిపల్లిలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తున్నామని అన్నారు. పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు కూడా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రమాదాలు జరిగిన సంఘంలో చాలా మంది బాధితులను ఆసుపత్రిలో జాయిన్ చేయడానికి ముందుకు రావడం లేదని, దీనిని నివారించేందుకు ప్రభుత్వం రహ వీర్ పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రమాదం జరిగినప్పుడు బాధితులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రిలో జాయిన్ చేస్తే 25 వేల రూపాయల ప్రోత్సాహకం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ చేస్తే చికిత్స కోసం లక్షన్నర వరకు ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మంథని పట్టణంలో 32 లక్షల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జె.బి.ఎస్ రిన్నోవేషన్ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిపి రామ్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇళ్లల్లో వరుస అగ్నిప్రమాదాలు

**చిన్న పాటి ఖర్చుతో మీ ఇల్లు సేఫ్**

**ఏడాదిలో ఇప్పటి వరకు 987 అగ్ని ప్రమాదాలు**

**వాటిలో ఇళ్లలో జరిగే ప్రమాదాలూ అధిక సంఖ్యలోనే**

**కేవలం రూ.3 వేల ఖర్చుతో ఇంటిని అగ్నిప్రమాద రహితరంగా మార్చుకోవచ్చంటున్న నిపుణులు**

వేసవి కాలం వచ్చిందంటే చాలు వాతావరణంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతాయి. అయితే పెరుగుతున్న ఎండలతో పాటే అగ్ని ప్రమాదాల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. ఇళ్లు, అపార్ట్‌మెంట్లలో జరిగే ప్రమాదాల్లో ప్రాణ, ఆస్తి నష్టం భారీగా సంభవించే ప్రమాదముంది. ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 987 అగ్ని ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇవి బహిరంగ ప్రదేశాలలోనే అధికంగా జరిగినప్పటికీ, తర్వాత ఎక్కువగా ఇళ్లలోనే జరగడం కాస్త ఆందోళన కలిగించే అంశంగా నిలుస్తోంది. ఈ ప్రమాదాలపై కొంత అవగాహన ఉంటే వీటిని అరికట్టవచ్చని అగ్నిమాపక శాఖ





చెబుతోంది. కేవలం రూ.3 వేల ఖర్చుతో ఇంటిని అగ్నిప్రమాద రహితంగా మార్చుకోవచ్చని అంటోంది. ఈ వేసవిలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఇంట్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**గ్యాస్ సేఫ్టీ ముఖ్యం :** ఇంట్లో గ్యాస్‌పై వంట చేస్తాము. అది పూర్తయ్యాక గ్యాస్ రెగ్యులేటర్‌ను కచ్చితంగా ఆపేయాలి. ఇప్పటి వరకూ ఇళ్లల్లో జరిగే అగ్నిప్రమాదాలకు గ్యాస్ రెగ్యులేటర్ ఆపేయకపోవడం ప్రధాన కారణమని నిపుణులు అంటున్నారు. దీనితో పాటు ఇంట్లో కేవలం ఐఎస్ఐ గుర్తు ఉన్న స్టవ్, పైప్‌లను మాత్రమే వాడాలని సూచిస్తున్నారు. పైగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పైపు మార్చాలని చెబుతున్నారు. రెగ్యులేటర్, కొత్త పైపులు రూ.500లోపే దొరుకుతాయి.

**అతుకుల తీగలు వాడొద్దు :** అగ్ని ప్రమాదాలకు మరో ప్రధాన కారణం కరెంట్. ఇంట్లో ఈ విషయంపై సరైన అవగాహన లేకపోడంతో ప్రమాదాలు సంభవిస్తాయి. వీటిలో ముఖ్యమైనవి ఒకే సాకెట్‌లో ఎక్కువ ప్లగ్గులు పెట్టకూడదని నిపుణులు అంటున్నారు. ఎంసీబీల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచిస్తున్నారు. ఇంట్లోని విద్యుత్ తీగలకు అతుకులు ఉండకుండా చూసుకోవాలని చెబుతున్నారు. అవసరం లేని పరికరాలు స్విచ్ ఆఫ్ చేయాలని అంటున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లే సందర్భాల్లో అన్ని స్విచ్‌లు ఆఫ్ చేసి ఉన్నాయా? లేదా అనే విషయాన్ని గమనించాలని చెబుతున్నారు.

**ప్రమాదాలు నివారించేందుకు ఇవే కీలకం :** వంట గది, హాలు, పడక గదుల్లో స్మోక్ డికెక్టర్ ఏర్పాటు చేసుకుంటే అగ్ని ప్రమాదాలు జరిగితే మనల్ని హెచ్చరిస్తాయి. రూ.500 నుంచి వీటి ధర ప్రారంభమవుతోంది. మనం ఇంట్లో లేనప్పుడు ప్రమాదం జరిగితే స్మోక్ డికెక్టర్లు గుర్తించి శబ్దాలు చేస్తాయి. దీంతో ఇరుగు పొరుగు అప్రమత్తం అవుతారు. దీని ద్వారా మంటల వ్యాప్తిని నివారించవచ్చు. మంటల తీవ్రతనూ వీలైనంత త్వరగా అదుపు చేయవచ్చు. వీటితో పాటు ఫైర్ స్ప్రింక్లర్స్ ఉంటే మరీ మంచిది. అలారం మోగిన మరుక్షణం ఇవి నీటిని విడుదల చేస్తాయి. దీనితో మంటలు వ్యాప్తి దాదాపుగా ఉండదు.

**బాడీ స్ప్రే తరహాలో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ :** ఇళ్లల్లో ముఖ్యంగా వంట గదిలో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ పెట్టాలి. మంటలు చిన్నగా మొదలైనప్పుడు సాధారణంగా ఇంటిలో నీటిని వినియోగిస్తాం. అయితే నీటికి బదులు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్‌ను వాడితే వేగంగా మంటలు అదుపులోకి వస్తాయి. వీటిలో పెద్దవి రూ. 1500 నుంచి అందుబాటులో ఉన్నాయి. బాడీ స్ప్రే తరహాలో చిన్నవి కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.

**పిల్లలకు వీటిపై శిక్షణ ఇవ్వాలి :** ఇంట్లో చిన్న పిల్లలుంటే అగ్గిపెట్టెలు, లైటర్ తదితర నిప్పు సృష్టించే వస్తువుల్ని వారికి దూరంగా ఉంచాలి. మంట అంటే ఆట వస్తువు అనుకుని వారు దేనికైనా నిప్పు పెట్టవచ్చు. అయితే ఇంట్లో మంట అంటుకుంటే వాటిని ఎలా ఆర్పాలి? బయటకు ఎలా పరిగెత్తి ఇరుగు పొరుగుకు సమాచారం ఇవ్వాలి? 101కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడం వంటి అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించాలి.

**ఎస్కేప్ ప్లాన్ ముఖ్యం :** అపార్ట్‌మెంట్‌లలో ఉండేవారు మెయిన్ డోర్, బాల్కనీ రెండు దారులను ఖాళీగా ఉంచాలి. మంటలు వ్యాపిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కుటుంబంలో ప్రతి ఒక్కరికీ కచ్చితంగా అవగాహన కల్పించాలి. ఇంటి తాళం ఎప్పుడూ ఒకే చోట పెట్టాలి. దీనివల్ల ప్రమాదం జరిగితే వేగంగా తప్పించుకునే వీలుంటుంది.

# 'సిలిండర్లు మీరే తెచ్చుకోండి లేదంటే మేం పెట్టిందే తినండి'

**పెళ్లివారింట 'మెనూ' చింత**

**శుభకార్యాలపై యుద్ధ ప్రభావం**

**వాణిజ్య సిలిండర్ల కొరతతో వంటకు తిప్పలు**

**తెలుగు రాష్ట్రాల్లో మే 10 వరకు పెద్ద సంఖ్యలో పెళ్లిళ్లు, గృహ ప్రవేశ వేడుకలు**



శుభకార్యం అంటే ఎవరికైనా గుర్తొచ్చేది విందు భోజనం. ఇక పెళ్లిళ్లయితే వివాహాని కన్నా ముందు భోజనాలే ఎక్కడ అని వెతుకుతుంటారు చాలా మంది. అక్కడ అన్నం, బిర్యానీ, బూరెలు, గారెలు, అప్పడాలు, స్వీట్లు, బొబ్బట్లు, కీరా ఇలా సకల రుచులూ పళ్లెంలో ఉండి తీరాల్సిందే. కానీ ప్రస్తుతం పశ్చిమాసియా యుద్ధం కారణంగా అతిథులు ఇష్టపడి తినే అన్ని వంటకాలు వడ్డించాలనే నిర్వాహకుల ఆశ నెరవేరేలా లేదు. వాణిజ్య సిలిండర్ల కొరత నేపథ్యంలో ఆహ్వాన పత్రికల పంపిణీ, దుస్తుల కొనుగోళ్ల వంటి ముఖ్యమైన ఏర్పాట్ల సంగతి అటుంచి, పెళ్లికి వచ్చే వారికి విందు భోజనాలు ఎలా అనే దిగులే వారిని ఎక్కువ వేధిస్తోంది. ఇటీవల వివాహనికి గ్యాస్ కొరతతో ఆ పెళ్లింటి వారు నిరాశ చెందుతున్నారు.బోడుప్పల్‌కు చెందిన ఉపాధ్యాయుడి కుమార్తె వివాహం ఈ నెలలో నిర్ణయించారు. ఇందుకోసం 3 నెలల క్రితమే ఫంక్షన్ హాల్‌తో పాటు కేటరింగ్ వారితో ఒప్పందం కుదుర్చుకుని అడ్వాన్స్ కూడా ఇచ్చారు. పెళ్లి గడువు దగ్గర పడుతున్న సమయంలో కేటరింగ్ గుత్తేదారు సిలిండర్లు దొరకడం లేదని, కట్టెల పొయ్యి మీదనే వంట చేస్తానని, ఇప్పుడున్న పరిస్థితుల్లో ముందుగా అనుకున్న ప్రకారం మెనూ కూడా అందించలేనని చెప్పడంతో పెళ్లింటి వారు బాధ పడుతున్నారు.హనుమకొండ జిల్లా దామెర గ్రామానికి చెందిన అమ్మాయి వివాహం ఈ నెలలో జరగాల్సి ఉంది. మూడు నెలల క్రితమే వీరి నిశ్చితార్థం కాగా, ఆ సమయంలోనే ఫంక్షన్ హాల్ మాట్లాడుకున్నారు. అయితే ఒప్పందం ప్రకారం ఫంక్షన్ హాల్ నిర్వాహకులే వంటకు సిలిండర్లు సమకూర్చాలి. అయితే ఇప్పుడున్న పరిస్థితుల నేపథ్యంలో వారు చేతులెత్తేయడంతో ఏం చేయాలో దిక్కు తెలియని పరిస్థితిలో ఆ కుమార్తె తండ్రి ఆవేదన చెందుతున్నారు.**వేల సంఖ్యలో శుభకార్యాలు :** తెలుగు రాష్ట్రాల్లో ఈ నెలతో పాటు మే 10వ తేదీ వరకు పెద్ద సంఖ్యలో శుభ ముహూర్తాలు ఉన్నాయి. వేల సంఖ్యలో గృహ ప్రవేశాలు, నిశ్చితార్థాలు, వివాహాలు సహా ఇతర శుభకార్యాలు జరగనున్నాయి. ఒక్క ఏప్రిల్ రెండో వారంలోనే హైదరాబాద్‌లో వేల జంటలు ఒక్కటి కానున్నాయి. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య యుద్ధం తెలంగాణలో వేడుకలపై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా వేడుకల్లో ప్రధానమైన అంశం భోజనాలు, వాటిని తయారు చేయడానికి వాణిజ్య సిలిండర్ల కొరత వల్ల వంటవాళ్లు, కేటరింగ్ నిర్వాహకులు, ఫంక్షన్ హాళ్ల నిర్వాహకులు సిలిండర్లు సమకూర్చుకోవాలని, లేనిపక్షంలో కట్టెల పొయ్యి మీద వంట చేస్తామని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పేస్తున్నారు.

**వేదిక వద్దే వంటకాలు సిద్ధం :** ఈ మధ్య కాలంలో వేడుక జరిగే వేదిక వద్దే దోసెలు, రోటీలు, పూరీలు, బొబ్బట్లు, ఇతర వంటకాలు వేడివేడిగా సిద్ధం చేసి వడ్డించే ట్రెండ్ కొనసాగుతుండగా, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది సాధ్యం కాదని తెగేసి అంటున్నారు. కొన్నిచోట్ల శుభకార్యాల్లో అతిథులకు టీ, కాఫీలకు బదులు కూల్‌డ్రింక్స్ మాత్రమే అందిస్తున్నారు. 'మీరే సిలిండర్లు సమకూర్చండి. లేదంటే మేం పెట్టిందే తినండి' అంటూ కేటరింగ్ నిర్వాహకులు కొన్ని షరతులు విధిస్తుండటంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదని ఓ వధువు తండ్రి లబోదిబోమనగా, గట్టిగా మాట్లాడితే ముందస్తుగా కుదుర్చుకున్న ఒప్పందాలు రద్దు చేసుకోవడానికి కూడా వాళ్లు ఆలోచించడం లేదు. దీంతో సర్దుకోక తప్పడం లేదని మరో వరుడి తండ్రి పేర్కొనడం పరిస్థితిని తెలియజేస్తోంది.

**భారీగా పెరిగిన కట్టెలు, బొగ్గుల ధరలు :** వాణిజ్య సిలిండర్లు దొరక్కపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక చేసేదేం లేక రెండు కట్టెల పొయ్యిలు కొనుగోలు చేశానని లాలాపేటకు చెందిన కేటరింగ్ నిర్వాహకుడు జగన్నాథ్ పేర్కొన్నారు. గ్యాస్ కొరత వల్ల కట్టెల ధరలు, బొగ్గుల ధరలు కూడా భారీగా పెరిగాయని ఉప్పల్‌కు చెందిన కేటరింగ్ నిర్వాహకుడు భస్వరాజ్ తెలిపారు.

# భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి ఘన నివాళులర్పించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 14:** రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హయత్ నగర్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి . ఈ సందర్భంగా ఆయన హయత్ నగర్ జాతీయ రహదారి పై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, అనుమగల్ హయత్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి, తొర్రూర్ రోడ్ పెద్దమ్మ గుడి సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అంబేద్కర్ కాలనీలో నూతనంగ ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి వెలుగుదారి. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి అపారమైనది. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా సమాన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా మోర్చా నాయకులు పారంద మహేష్, సీనియర్ నాయకులు సంఘీ అశోక్,జంజ్య నాయక్, సురేష్ రెడ్డి, బాలు నాయక్,శక్తి సింగ్,డివిజన్ మోర్చా అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్, బీజేవైఎం సీనియర్ నాయకులు ఎర్ర ప్రేమ్, బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్,బీజేవైఎం నాయకులు అభిలాష్, ప్రణవ్, మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు ఆధ్వర్యంలో చేసిన కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మి ప్రసన్న రామ్మోహన్ గౌడ్ పాల్గొని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నివాళులు అర్పించిన వారిలో ఆడాల రమేష్, కొంగరి మహేష్, మల్లెపాక యాదగిరి,సరస్వతి,ప్రమీల, గౌరీ, రాణి తదితరులున్నారు.

## అంబేద్కర్ కి నివాళులు అర్పించినా కుంచ సాయికిరణ్ గౌడ్



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,ఏప్రిల్ 14:** ఎల్బీనగర్ చౌరస్తా లో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళు లు అర్పించినా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంతటి శ్రీనివాస్ గౌడ్, కుంచ సాయికిరణ్ గౌడ్ మరియు నరేష్ పాల్గొన్నారు.

# రూ.32 లక్షలతో నిర్మించిన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యం మంత్రి శ్రీధర్ బాబు**





**మంథని, ఏప్రిల్ 14 (వార్త సంధ్య ) :** మంథని మున్సిపాలిటీ పరిధిలో రూ.32 లక్షల వ్యయంతో నిర్మించిన ఎంపీపీఎస్ జేబీఎస్ పాఠశాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పాఠశాల పరిసరాల్లో విద్యార్థి, విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ద్వారా ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అధ్వర్యం లో సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పశీపిని.



**గంపలగూడెం, ఏప్రిల్ 14(వార్త సంధ్య):- ఎన్టీఆర్ జిల్లా,తిరువూరు నియోజకవర్గం :** గంపలగూడెం మండలం కొత్తపల్లి గ్రామంలో పుప్పాల శ్రీలక్ష్మి ను వారి నివాసం వద్ద కలసి రూ 28,941/- విలువ గల సీ.ఎం.ఆర్.ఎఫ్. చెక్కును ఎమ్మెల్యే కొలికపుడి అందజేశారు.ఈ సందర్భంగా శ్రీలక్ష్మి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, వైద్య చికిత్సకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చి,మెరుగైన వైద్య సేవలు పొందేందుకు తగిన సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నామని, ముఖ్యంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని అయన పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా ట్యాంక్ బండ్ వద్ద నివాళులర్పించిన కలెక్టర్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, వార్త సంధ్య :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమానం అనే విలువలపై ఆధారపడి ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆచరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక పురోగతి సాధ్యమని, యువత అంబేద్కర్ బాటలో నడిచి ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు.అంబేద్కర్ దూరదృష్టి వల్లే భారతదేశం ప్రజాస్వామ్య, సమానత్వం ఆధారిత దేశంగా ఎదిగిందని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామరావు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ అంటే ఏమిటి

## దీన్ని బ్లాక్ చేస్తే భారత్‌కు నష్టమేంటి

ప్రపంచ వాణిజ్యానికి గుండెకాయ వంటి హోర్ముజ్ జలసంధి వద్ద ఇప్పుడు యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరాన్ నౌకాశ్రయాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్బంధనాన్ని ప్రకటించడంతో, అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడిచమురులో దాదాపు 20 శాతం ఈ సన్నని జలసంధి గుండానే వెళ్లాలి. ఇప్పుడు అక్కడ నెలకొన్న అనిశ్చితి వల్ల సామాన్యుడి నుంచి పెద్ద పెద్ద పరిశ్రమల వరకు అందరూ ఆందోళన చెందుతున్నారు.పర్షియన్ గల్ఫ్ , గల్ఫ్ ఆఫ్ ఓమన్ మధ్య ఉన్న ఒక సన్నని జలసంధినే 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్' అంటారు. ఇది ప్రపంచంలోనే అత్యంత వ్యూహాత్మకమైన సముద్ర మార్గం. ప్రపంచవ్యాప్తంగా సరఫరా అయ్యే ముడిచమురులో ఐదో వంతు (సుమారు 20%) ఈ మార్గం గుండానే రవాణా అవుతుంది. ఓమన్, ఇరాన్ దేశాల మధ్య ఉండే ఈ చిన్న మార్గం మూతపడితే, ప్రపంచ దేశాలకు చమురు సరఫరా నిలిచిపోయి ఆర్థిక వ్యవస్థలు కుప్పకూలే ప్రమాదం ఉంది. అందుకే దీనిని గ్లోబల్ ఎనర్జీ సప్లైకి 'చోక్ పాయింట్' అని పిలుస్తారు.అసలేమిటీ దిగ్బంధనం? అమెరికా ప్లాన్ ఏంటిఇరాన్ తన మొండివైఖరిని వీడాలని, యుద్ధ విరమణ చర్చలకు సహకరించాలని ఒత్తిడి తెచ్చేందుకు అమెరికా ఈ 'బ్లాకేడ్' అస్త్రాన్ని ప్రయోగించింది. అంటే, ఇరాన్ ఓడరేవుల నుంచి ఏ నౌక బయటకు రాకుండా, లోపలికి వెళ్లకుండా అమెరికా నౌకాదళం అడ్డుకుంటుంది. అయితే, ఇది అంత సులభమైన పని కాదు. వేల సంఖ్యలో ప్రయాణించే ట్యాంకర్లను నియంత్రించడానికి అమెరికాకు భారీ స్థాయిలో యుద్ధ నౌకలు, సైనిక వనరులు అవసరమవుతాయి. పైగా అంతర్జాతీయ చట్టాల ప్రకారం, ఆహారం , మానవతా సాయం అందించే నౌకలను అడ్డుకోవడం నేరం. దీనిని అమెరికా ఎలా బ్యాలెన్స్ చేస్తుందనేది ఇప్పుడు పెద్ద ప్రశ్న.ఈ రోజు రాత్రి ఇరాన్ శ్మశానంగా మారుతుంది.. ట్రంప్ సంచలన వ్యాఖ్యలు.. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళన..ఈ రోజు రాత్రి ఇరాన్ శ్మశానంగా మారుతుంది.. ట్రంప్ సంచలన వ్యాఖ్యలు.. ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళన..ఆకాశాన్ని తాకుతున్న చమురు ధరలుఈ ఉద్రిక్తతల ప్రభావం ఇప్పటికే మార్కెట్‌పై కనిపిస్తోంది.



యుద్ధానికి ముందు బ్యారెల్ ముడిచమురు ధర 70 డాలర్లు ఉండగా, ఇప్పుడు అది 100 డాలర్లు దాటిపోయింది. అమెరికాలో గ్యాసోలిన్ ధరలు లీటరుకు భారీగా పెరిగాయి. ఆసియా దేశాలు, ముఖ్యంగా భారత్ వంటి చమురు దిగుమతులపై ఆధారపడే దేశాలకు ఇది పెద్ద దెబ్బ. చమురు ధరలు పెరిగితే రవాణా ఖర్చులు పెరిగి, నిత్యావసర వస్తువుల ధరలు ఆటోమేటిక్‌గా ఆకాశాన్ని తాకుతాయి.కేవలం చమురు మాత్రమే కాదు.. ఆహార సంక్షోభం కూడా!హోర్మోజ్ జలసంధి కేవలం చమురుకే కాదు, ఎరువులు , ఆహార పదార్థాల సరఫరాకు కూడా అత్యంత ముఖ్యం. ప్రపంచానికి అవసరమైన ఎరువులలో 30 శాతం ఈ మార్గం గుండానే వస్తుంది. ఈ దిగ్బంధనం వల్ల వ్యవసాయం దెబ్బతిని, అంతర్జాతీయంగా ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. యూఏఈ, ఖతార్ వంటి దేశాలు తమ ఆహార అవసరాల కోసం విమానాలపై ఆధారపడాల్సి వస్తే, అక్కడ రేట్లు విపరీతంగా పెరిగిపోతాయి.ఇరాన్ ప్రతిఘటన ఎలా ఉంటుంది అమెరికా చర్యలకు ఇరాన్ కూడా దీటుగానే స్పందిస్తోంది. తమను అడ్డుకుంటే చిన్నపాటి వేగవంతమైన దాడి పడవలు , క్షిపణులతో పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తామని హెచ్చరిస్తోంది. ఒకవేళ ఇరు దేశాల మధ్య ఘర్షణ పెరిగితే, ఈ జలసంధి పూర్తిగా మూతపడే ప్రమాదం ఉంది. అదే జరిగితే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం ఖాయం.

# హైదరాబాద్ ఎండలు ప్రాణాలు కాపాడుకోవడానికి ఈ జాగ్రత్తలు తప్పనిసరి!



హైదరాబాద్‌ను భానుడు భయపెడుతున్నాడు. నగరంలో ఎండలు మండిపోతుండటంతో వాతావరణ శాఖ ఏప్రిల్ 16 వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. నగరం అంతటా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో నీరు, విద్యుత్ వినియోగంపై తీవ్ర ఒత్తిడి పడనుండటంతో నగరవాసులు, బిల్డర్లు అప్రమత్తమవుతున్నారు. ఈ సవాల్‌తో కూడిన వారంలో నిత్యావసర వనరుల కొరత రాకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి.ముఖ్యంగా ఉప్పల్, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఎండ ప్రభావం అప్పుడే స్పష్టంగా కనిపిస్తోంది. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ల నుంచి జలమండలి పోర్టల్ ద్వారా వాటర్ ట్యాంకర్ల బుకింగ్స్ భారీగా పెరిగాయి. నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు అనవసర వినియోగంపై ఆంక్షలు విధిస్తున్నాయి. ప్రతి ఇంటికీ కనీస అవసరాలకు సరిపడా నీరు అందాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయాలు తీసుకుంటున్నారు.హైదరాబాద్ ఎండలు: నీటి పొదుపు ఇలా..సాయంత్రం వేళ నీటి కొరత రాకుండా ఉండాలంటే అద్దెదారులు, యజమానులు నీటిని నిల్వ చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అటు బిల్డర్లు కూడా మధ్యాహ్నం ఎండ నుంచి కార్మికులను రక్షించేందుకు పని వేళల్లో మార్పులు చేస్తున్నారు. చాలా చోట్ల మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు పనులను నిలిపివేస్తున్నారు. ఇలాంటి చిన్న చిన్న మార్పులు కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, పనులు సురక్షితంగా సాగేలా చేస్తాయి.యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి?యంగ్ ఎంట్రప్రెన్యూర్స్ సమ్మిట్: చిన్న స్టార్టప్‌లు కోట్లు ఎలా సంపాదిస్తున్నాయి?విద్యుత్ వినియోగం.. జాగ్రత్తలు ఇవే!ఎండల ధాటికి ఏసీల వాడకం పెరగడంతో విద్యుత్ డిమాండ్ అమాంతం పెరుగుతోంది. పవర్ గ్రిడ్‌పై భారం పడకుండా ఉండాలంటే ఏసీలను 24 డిగ్రీల వద్ద సెట్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, లోడ్‌ను తట్టుకునేలా వైరింగ్ వ్యవస్థ ఉందో లేదో యజమానులు ఒకసారి చెక్ చేసుకోవాలి. సరైన మెయింటెనెన్స్ ఉంటేనే వేసవిలో తరచూ వచ్చే పవర్ కట్స్ సమస్య నుంచి తప్పించుకోవచ్చు.ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు తగినంత నీరు తాగుతూ ఇంట్లోనే ఉండటం సురక్షితం. ఎప్పటికప్పుడు వాతావరణ అప్‌డేట్స్ గమనిస్తూ, అధికారులు ఇచ్చే ఆరోగ్య సూచనలను పాటించాలి. ఈ ఆరెంజ్ అలర్ట్ సమయంలో నగరవాసుల సహకారం ఎంతో కీలకం. ముందస్తుగా సిద్ధమైతేనే ఉష్ణోగ్రతలు తగ్గే వరకు ఎండల నుంచి ఉపశమనం పొందవచ్చు.

# బెంగళూరులో రూ. 500తో రోజంతా గడపడం సాధ్యమేనా

## ఈ యువతి ఏం చేసిందో చూడండి!

భారతదేశంలో అత్యంత ఖరీదైన నగరాల్లో బెంగళూరు ఒకటి. ఇక్కడ అడుగు పెడితే చాలు.. క్యాబ్ చార్జీల దగ్గర నుంచి హోటల్ బిల్లుల వరకు అన్నీ చుక్కలు చూపిస్తుంటాయి. సామాన్యుడు ఇక్కడ సర్వైవ్ అవ్వడం అంత ఈజీ కాదనేది అందరి మాట. అయితే, పశ్చిమ బెంగాల్‌కు చెందిన ప్రియాంక మొండల్ అనే యువతి ఈ అంచనాలను తిరగరాసింది. కేవలం 500 రూపాయల బడ్జెట్‌తో గార్డెన్ సిటీలో ఒక రోజంతా గడపగలమా? అనే ఆసక్తికరమైన ప్రయోగాన్ని చేసి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.తక్కువతో మొదలై.. మెట్రోతో సాగి..ప్రియాంక తన రోజును చాలా సింపుల్‌గా ప్రారంభించింది. ఉదయం టిఫిన్ కోసం తక్కువ ధరలో దొరికే ఇడ్లీలను ఎంచుకుంది. ఇక రవాణా విషయానికి వస్తే, బెంగళూరులో ఊబర్, ఓలా వంటి క్యాబ్‌లు బుక్ చేస్తే వందల రూపాయలు ఖర్చవుతాయని అందరికీ తెలిసిందే. అందుకే ఆమె తెలివిగా మెట్రో రైలును ఆశ్రయించింది. దీనివల్ల ప్రయాణ ఖర్చులు భారీగా తగ్గాయి. మధ్యలో ఒక చిన్న టీ బ్రేక్ తీసుకుంటూ తన ప్రయాణాన్ని కొనసాగించింది. బెంగళూరులో రూ. 5 వేలకే రూమ్..ఈ ఏరియాలోకి రమ్మని పిలుస్తున్న ఇంటి ఓనర్లు..లంచ్ టైమ్ షాక్!అయితే, మధ్యాహ్నం భోజనం సమయానికి ప్రియాంకకు అసలైన సవాలు ఎదురైంది. బెంగళూరు లోని ఒక హోటల్‌లో మెనూ చూడగానే రేట్లు చూసి ఆమె ఒక్కసారిగా షాక్‌కు గురైంది. సామాన్యమైన భోజనం కూడా చాలా కాస్ట్లీగా అనిపించింది. అయినప్పటికీ, వెనక్కి తగ్గకుండా తన బడ్జెట్ పరిమితిని దృష్టిలో పెట్టుకుని, కేవలం 120 రూపాయలలోనే తన లంచ్ పూర్తి చేసింది. పక్కా ప్లానింగ్ ఉంటే ఏదైనా సాధ్యమేనని ఆమె నిరూపించింది.మిగిలిన డబ్బుతో సేఫ్..సాయంత్రం వేళ ఆకలి వేసినప్పుడు భారీ రెస్టారెంట్లకు వెళ్లకుండా, ఒక వడపావ్ , టీతో సరిపెట్టుకుంది. అప్పటికే తన బడ్జెట్ దాదాపు అయిపోవచ్చని గ్రహించిన ప్రియాంక, వెంటనే ఇంటికి తిరుగు ప్రయాణమైంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటం టే, 500 రూపాయల బడ్జెట్ పెట్టుకుంటే, రోజు చివరలో ఆమె చేతిలో ఇంకా 200 రూపాయలు మిగిలాయి. అంటే కేవలం 300 రూపాయలతోనే ఆమె తన రోజును విజయవంతంగా ముగించింది .సోషల్ మీడియా స్పందన ప్రియా ఒక షేర్ చేసిన ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు.





"ఇందిరా క్యాంటీన్లకు వెళ్తే కేవలం 30 రూపాయలకే భోజనం దొరుకుతుంది, ఇంకా తక్కువలో పూర్తి చేయొచ్చు" అని కొందరు సలహాలు ఇస్తుంటే, "మేము కూడా ఇలాంటి బడ్జెట్ ప్లానింగ్ పాటిస్తాం" అని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసా యాపిల్ కంపెనీలో ఉద్యోగం.. లక్షల్లో జీతం.. కానీ ఈ టెక్కీ ఆటో ఎందుకు నడుపుతున్నాడో తెలుసామొత్తానికి, ఎంత ఖరీదైన నగరమైనా సరే, అనవసర ఖర్చులకు పోకుండా ప్లాన్ చేసుకుంటే తక్కువతో బతకడం సాధ్యమేనని ప్రియాంక స్టోరీ నిరూపిస్తోంది. బెంగళూరు లాంటి నగరాల్లో జీవన ప్రమాణాలు పెరగడం వల్ల ఖర్చులు ఆకాశాన్ని తాకుతున్న మాట నిజమే. అయితే, విలాసాల కంటే అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ.. క్యాబ్‌లకు బదులు మెట్రో, స్టార్ హోటళ్లకు బదులు స్థానిక టిఫిన్ సెంటర్లను ఎంచుకుంటే ఖచ్చితంగా డబ్బు ఆదా చేయవచ్చు. ఈ వీడియో చూసిన నెటిజన్లు కూడా "ఖర్చు అనేది మనం ఉండే నగరం మీద మాత్రమే కాదు, మనం చేసే ఖర్చు చేసే పద్ధతి మీద కూడా ఆధారపడి ఉంటుంది" అని అభిప్రాయపడుతున్నారు

# హైదరాబాద్‌లో డ్రైవర్ లేని పాడ్ టాక్సీలు! ఆ ఏరియా వాళ్లకు పండగే!



## హైదరాబాద్ అంటేనే ఐటీ హబ్

హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాల్లో ఉదయం, సాయంత్రం ఆఫీసు వేళల్లో ట్రాఫిక్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. మెట్రో స్టేషన్ వరకు బానే చేరుకుంటున్నాం కానీ, అక్కడ దిగాక ఆఫీసుకి వెళ్లడానికి సరైన రవాణా సౌకర్యం లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. ఈ 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ' సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ ఒక అద్భుతమైన ప్లాన్ తో ముందుకు వచ్చింది. అదే 'పర్సనల్ రాపిడ్ ట్రాన్సిట్' లేదా మనం వాడుక భాషలో చెప్పుకునే 'పాడ్ టాక్సీలు'.ఏమిటీ పాడ్ టాక్సీ ప్రాజెక్ట్పాడ్ టాక్సీలు అంటే డ్రైవర్ అవసరం లేని చిన్నపాటి ఎలక్ట్రిక్ వాహనాలు. ఇవి ప్రత్యేకంగా నిర్మించిన ట్రాక్‌లపై (ఎలివేటెడ్ కారిడార్స్) నడుస్తాయి. ఇవి చూడటానికి చిన్న కార్లలా ఉండి, ఒకేసారి నలుగురు నుంచి ఆరుగురు ప్రయాణించడానికి వీలుగా ఉంటాయి. మీరు మెట్రో స్టేషన్ దిగిన వెంటనే ఈ పాడ్ టాక్సీ ఎక్కి నేరుగా మీ ఆఫీసు వద్దకో లేదా నిర్దేశించిన పాయింట్ వద్దకో చేరుకోవచ్చు. రియల్ ఎస్టేట్‌లో మారిన లెక్కలు! బెంగళూరు, హైదరాబాద్‌లో ట్రెండ్ ఎలా ఉందంటే..ఏ ఏ ప్రాంతాలను కలుపుతుందిప్రస్తుత ప్లాన్ ప్రకారం, హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాలను ఈ నెట్‌వర్క్ అనుసంధానిస్తుంది. ముఖ్యంగా..హైటెక్ సిటీ , రాయదుర్గం మెట్రో స్టేషన్లు. నాలెడ్జ్ సిటీ , ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్. తెలంగాణ రాష్ట్ర సచివాలయం పరిసరాలు. రాయదుర్గం నుంచి కూకట్‌పల్లి కారిడార్.ఈ ప్రాంతాలన్నీ ఐటీ కంపెనీలు, పెద్ద పెద్ద వ్యాపార సముదాయాలతో నిండి ఉంటాయి. ఇక్కడ ఫుట్‌ఫాల్ (జనాల తాకిడి) చాలా ఎక్కువ. కాబట్టి, ఈ ప్రాంతాల్లో పాడ్ టాక్సీలు అందుబాటులోకి వస్తే సామాన్యులకు, ఉద్యోగులకు ప్రయాణం చాలా సులువు అవుతుంది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ జోరు! అలాంటి ఇళ్లకే ఫుల్ డిమాండ్!ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితి ఏమిటిఈ భారీ ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే ముగ్గురు కన్సల్టెంట్స్ (రాజూరా ~ాంంశీఎఱ్ఞవం, బిడ్లు దాఖలు చేశారు. వీరు క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ప్రాజెక్ట్ ఎంత వరకు లాభదాయకం? ఎక్కడెక్కడ ట్రాకులు నిర్మించాలి? సాంకేతికత ఎలా ఉండాలి? అనే అంశాలపై నివేదిక ఇస్తారు. ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అంటే ప్రభుత్వం , ప్రైవేట్ సంస్థలు కలిసి దీనిని నిర్మించి, నిర్వహిస్తాయి.ప్రయాణికులకు కలిగే ప్రయోజనాలుసాధారణ బస్సులు లేదా ఆటోల కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా, ఈ పాడ్ టాక్సీలు నిరంతరం అందుబాటులో ఉంటాయి. ఇది ఎలక్ట్రిక్ వాహనం కావడం వల్ల కాలుష్యం ఉండదు. పైగా, గాలిలో ప్రత్యేక ట్రాక్‌లపై వెళ్తాయి కాబట్టి కింద రోడ్డుపై ఉండే ట్రాఫిక్ జామ్‌లతో అస్సలు సంబంధం ఉండదు. ముంబై వంటి నగరాల్లో కూడా ఇలాంటి ప్రాజెక్టుల గురించి చర్చ జరుగుతోంది, కానీ హైదరాబాద్ నగరం ఈ విషయంలో ఒక అడుగు ముందే ఉంది. త్వరలోనే ఈ కల సాకారమైతే, భాగ్యనగరం ప్రపంచ స్థాయి నగరాల జాబితాలో మరో మెట్టు ఎక్కుతుంది.

# భారత్‌లోకి భారీగా పెట్టుబడులు

## ' డిక్లరేషన్'కు 88 దేశాల సంతకాలు అశ్వినీ వైష్ణవ్

## దిల్లీ వేదికగా జరిగిన 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో

## దిల్లీ డిక్లరేషన్‌కు ఏకగ్రీవ ఆమోదం



కృత్రిమ మేధ భవిష్యత్తుపై అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. భారత్ నేతృత్వంలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో రూపొందించిన 'దిల్లీ డిక్లరేషన్' కు ప్రపంచ అగ్రరాజ్యాలైన అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యాతో సహా మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు తమ మద్దతును తెలిపినట్లు కేంద్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఏఐ లక్ష్యాల సహకారంలో ఇదొక మైలురాయిగా పేర్కొన్నారు. ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు దిల్లీలో జరిగిన గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు.ప్రధాని మోదీ ప్రతిపాదించిన "హ్యూమన్-సెంట్రిక్ ఏఐ" విజన్‌ను ప్రపంచ దేశాలు స్వీకరించాయని కేంద్ర మంత్రి వివరించారు. ఏఐ సాంకేతికత ప్రయోజనాలు కేవలం కొద్ది దేశాలకు లేదా సంస్థలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అందేలా చేయాలని అన్ని దేశాలు అంగీకరించాయని ఆయన తెలిపారు. భారతీయ సంస్కృతిలో మూల సూత్రమైన 'సర్వజన హితాయ, సర్వజన సుఖాయ' అనే మంత్రాన్ని ఏఐ టెక్నాలజీ అమలులో అంతర్జాతీయ సూత్రంగా ఈ సదస్సు గుర్తించించినట్లు చెప్పారు. అమెరికా, చైనా, బ్రిటన్, రష్యా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, ఇటలీ, ఇజ్రాయెల్, జర్మనీ, సింగపూర్, దక్షిణ కొరియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్, వంటి దేశాలు ఈ డిక్లరేషన్‌పై సంతకాలు చేశాయి. పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంక, భూటాన్ కూడా ఇందులో భాగస్వాములయ్యాయి."దిల్లీలో జరిగిన 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' అంతర్జాతీయ సహకారంలో ఒక మైలురాయిని అధిగమించింది. 'దిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' ఏకగ్రీవ ఆమోదంతో ముగిసింది. ఆర్థిక వృద్ధి, సామాజిక శ్రేయస్సు కోసం ఏఐని వినియోగించుకోవడంలో అంతర్జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం కుదిరింది. మొత్తం 88 దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఈ డిక్లరేషన్‌ను ఆమోదించాయి."- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ప్రపంచ దేశాలన్నీ ఏకగ్రీవంగా భారత్ పక్షాన నిలవడం గర్వకారణంగా ఉందని మంత్రి తెలిపారు. ఏఐ వనరులను కేవలం కొన్ని ధనిక దేశాలు లేదా కొన్ని కార్పొరేట్ సంస్థలకే పరిమితం చేయకుండా, వాటిని ప్రజాస్వామ్యబద్ధం చేయాలని తాము కోరినట్లు చెప్పారు. ఈ సాంకేతికత ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి, ప్రపంచంలోని ప్రతి మూలకు చేరాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దార్శనికతను ప్రపంచం ఇప్పుడు అధికారికంగా ఆమోదించిందన్నారు.గ్లోబల్ సౌత్ నుంచి తొలి అడుగుఏఐ సాంకేతికతపై సాధారణంగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల్లోనే చర్చలు జరుగుతుంటాయి. అయితే, గ్లోబల్ సౌత్ నుంచి ఇటువంటి భారీ ఏఐ సదస్సును నిర్వహించిన ఘనత భారత్‌కు దక్కింది. అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలను, అక్కడ ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఏఐ పాలన, భద్రత వంటి అంశాలపై దిల్లీ వేదికగా విస్తృతమైన చర్చలు జరిగాయి. ఈ సదస్సు కేవలం ఆయా దేశాల ప్రభుత్వాలే కాకుండా, ప్రపంచ ప్రసిద్ధ టెక్నాలజీ కంపెనీల నిపుణులు, ఇన్నోవేటర్లు, సివిల్ సొసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు. భారతదేశం నుంచి స్టార్టప్ వ్యవస్థాపకులు తమ ఆవిష్కరణలను ప్రదర్శించి, భారతీయ మేధాశక్తిని ప్రపంచానికి పరిచయం చేశారు.ఏఐ సదస్సులో ప్రధానంగా చర్చించిన అంశాలు ఇవే!ఏఐ వల్ల తలెత్తే ముప్పులను ఎలా అరికట్టాలి? డీప్ ఫేక్స్ వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై సభ్య దేశాలు ఒక అవగాహనకు వచ్చాయి.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఏఐని సామాన్యుడికి ఉపయోగపడేలా ఎలా మార్చాలి అనే అంశంపై దృష్టి సారించారు.ఏఐ రాకతో ఉపాధి కోల్పోయే ప్రమాదం లేకుండా, ప్రజలకు అవసరమైన నైపుణ్య శిక్షణ ఎలా అందించాలి అనే దానిపై రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు.ఏఐ అల్గారిథమ్స్ పారదర్శకంగా ఉండాలని, ఎటువంటి వివక్షకు తావు ఇవ్వకూడదని డిక్లరేషన్‌లో స్పష్టం .

# ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు గుడ్‌న్యూస్

## ఇక డబ్బులు విత్ డ్రా త్వరలోనే కొత్త యాప్

## ఈపీఎఫ్ఓ కీలక నిర్ణయం

## యుపీఐ ద్వారా నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి డబ్బులు

## క్లెయిమ్ దరఖాస్తుల బెడద ఇక ఉండదు

## కొత్త మొబైల్ యాప్ ట్రయల్స్ షురూ

## ఏప్రిల్ నుంచి అందుబాటులోకి





దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ఉద్యోగులకు ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ) శుభవార్త చెప్పింది. అత్యవసర సమయాల్లో పీఎఫ్ డబ్బులు తీసుకోవడానికి రోజుల తరబడి ఎదురుచూసే పని లేకుండా, ఇకపై క్షణాల్లోనే డబ్బును విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తేనుంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కొత్తగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా, 'యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్' సాయంతో పీఎఫ్ సభ్యులు తమ డబ్బును నేరుగా బ్యాంక్ ఖాతాల్లోకి బదిలీ చేసుకోవచ్చు.సరికొత్త యాప్, అద్భుతమైన ఫీచర్లుప్రస్తుతం పీఎఫ్ సేవలు ఉమాంగ్ యాప్ లేదా యూఏఎన్ పోర్టల్ ద్వారా అందుతున్నాయి. కానీ రాబోయే కొత్త యాప్ పూర్తిగా దీనికోసమే ప్రత్యేకంగా ఉంటుంది. ఈ యాప్‌లో సభ్యులు తమ ఖాతాలో ఎంత బ్యాలెన్స్ ఉందో చూసుకోవచ్చు. అందులో ఎంత మొత్తం విత్‌డ్రా చేసుకోవడానికి అర్హత ఉందో స్పష్టంగా కనిపిస్తుంది. బ్యాంక్ ఖాతాకు లింక్ అయిన యూపీఐ పిన్ ఉపయోగించి, సురక్షితంగా ఆ డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. పాస్‌బుక్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, ఇతర సేవలు కూడా ఇందులో మరింత సులభంగా ఉంటాయి. పాత పద్ధతిలో క్లెయిమ్ ఫారం నింపి, అప్లై చేసే తిప్పలు తప్పుతాయి.ట్రయల్స్ మొదలయ్యాయిఈ కొత్త విధానం ఎలా పనిచేస్తుందో పరీక్షించడానికి ఈపీఎఫ్ఓ ఇప్పటికే రంగంలోకి దిగింది. సుమారు 100 డమ్మీ ఖాతాలతో ప్రస్తుతం ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. ఇందులో ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే సరిచేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఏప్రిల్‌లో ఈ యాప్‌ను ఘనంగా ప్రారంభించేందుకు కేంద్ర కార్మిక శాఖ సన్నాహాలు చేస్తోంది.ఎంత డబ్బు తీసుకోవచ్చు అయితే పీఎఫ్ ఖాతాలోని మొత్తం డబ్బును యూపీఐ ద్వారా తీసుకునే వీలుండదు. ఖాతాలోని కొంత మొత్తాన్ని ఫ్రీజ్ చేస్తారు. అంటే అది భవిష్యత్తు అవసరాల కోసం ఉంటుంది. మిగిలిన పెద్ద మొత్తాన్ని మాత్రం సభ్యులు తమ అవసరాలకు అనుగుణంగా యూపీఐ ద్వారా వాడుకోవచ్చు. అనారోగ్యం, చదువు, పెళ్లిళ్లు, ఇళ్లు కట్టుకోవడం వంటి అత్యవసరాలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.ప్రస్తుత సమస్యలుఇప్పుడున్న విధానంలో పీఎఫ్ డబ్బులు రావాలంటే క్లెయిమ్ అప్లై చేయాలి. అది ప్రాసెస్ అయ్యి డబ్బులు రావడానికి సమయం పడుతుంది. ఏటా సుమారు 5 కోట్ల క్లెయిమ్స్ వస్తున్నాయి. వీటిని పరిష్కరించడం ఈపీఎఫ్ఓకు పెద్ద భారం. ఈ టైమ్ టేకింగ్ ప్రాసెస్‌ను తగ్గించడానికే కొత్త యాప్‌ను తెస్తున్నారు. దీనివల్ల సభ్యులకు సమయం ఆదా అవుతుంది, అధికారులకు పని భారం తగ్గుతుంది.ఆటో సెటిల్మెంట్ మోడ్ఇప్పటికే ఈపీఎఫ్ఓ ఆటో సెటిల్మెంట్ మోడ్ ద్వారా సేవలను వేగవంతం చేసింది. దీని ద్వారా మాన్యువల్ ప్రమేయం లేకుండానే కంప్యూటర్ ద్వారా 3 రోజుల్లో క్లెయిమ్స్ పరిష్కారం అవుతున్నాయి. గతంలో దీని పరిమితి రూ.1 లక్షగా ఉండేది. ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచారు. కోవిడ్ సమయంలో ప్రవేశపెట్టిన ఈ విధానం ఇప్పుడు ఎంతో మందికి ఆసరాగా నిలుస్తోంది.బ్యాంకులతో పోటీగా ఈపీఎఫ్ఓకు బ్యాంకింగ్ లైసెన్స్ లేదు కాబట్టి నేరుగా ఏటీఎంలా డబ్బులు ఇవ్వలేదు. కానీ ప్రభుత్వం మాత్రం ఈపీఎఫ్ఓ సేవలను బ్యాంకుల స్థాయికి తీసుకురావాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఈ యూపీఐ ఆధారిత విత్‌డ్రాయల్ సౌకర్యాన్ని తీసుకొస్తోంది. దేశంలోని దాదాపు 8 కోట్ల మంది పీఎఫ్ సభ్యులకు ఇది నిజంగానే ఒక శుభవార్త అని చెప్పవచ్చని సంబంధిత వర్గాలు.



## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ 'డ్రాగన్'పై పెరుగుతున్న హైప్


పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న డ్రాగన్ సినిమా రోజురోజుకు వార్తల్లో నిలుస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ , ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం ఇప్పటికే సినీ వర్గాల్లో భారీ క్రేజ్‌ను సంపాదించింది. 'ఆర్ఆర్ఆర్', 'దేవర' వంటి వరుస విజయాల తర్వాత ఎన్టీఆర్ నటిస్తున్న సినిమా కావడం, 'కేజీఎఫ్', 'సలార్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించడం ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచుతోంది. అయితే, గత కొన్ని రోజులుగా ఈ సినిమాకు సంబంధించి షూటింగ్, నటీనటుల ఎంపికపై సోషల్ మీడియాలో అనేక రూమర్స్ వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో హీరోతో సమానంగా పవర్‌ఫుల్ విలన్ పాత్ర ఉంటుందని ఇప్పటికే టాక్. తొలుత మలయాళ స్టార్ టోవినో థామస్ ను నెగటివ్ రోల్ కోసం సంప్రదించినట్లు వార్తలు వచ్చాయి. కానీ డేట్స్ సమస్యల కారణంగా ఆయన ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు సమాచారం. ఇప్పుడు ఈ కీలక పాత్ర కోసం బాలీవుడ్ స్టార్ షాహిద్ కపూర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఎన్టీఆర్‌కు ధీటుగా నిలిచే విలన్‌గా ఆయనను ఎంపిక చేయాలని మేకర్స్ భావిస్తున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే చర్చలు జరిగాయని, త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని టాక్ నడుస్తోంది. ఇక షూటింగ్ ఆగిపోయిందంటూ వచ్చిన వార్తలను చిత్ర బృందం ఖండించింది. ఎన్టీఆర్ లుక్ విషయంలో డైరెక్టర్‌తో విభేదాలు వచ్చాయని ప్రచారం జరిగినా, అందులో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేసింది. ప్రశాంత్ నీల్ తన సినిమాల్లో భారీ యాక్షన్ సన్నివేశాల కోసం ప్రతి షెడ్యూల్ మధ్య గ్యాప్ తీసుకోవడం సాధారణమేనని, ప్రస్తుతం షూటింగ్ ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగుతోందని తెలిపింది. ఈ సినిమాలో ఎన్టీఆర్ ఇప్పటివరకు చూడని రగ్గడ్, ఊర మాస్ లుక్‌లో కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే లీక్ అయిన కొన్ని ఫొటోలు అభిమానుల్లో ఆసక్తిని మరింత పెంచాయి. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ లుక్ లేదా టైటిల్ టీజర్ విడుదల చేసే అవకాశముందని తెలుస్తోంది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా రుక్మిణి వసంత్ నటిస్తుండగా, బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంగీతాన్ని రవి బస్రూర్ అందిస్తున్నారు. ఈ సినిమా 2026 చివరిలో లేదా 2027 ప్రారంభంలో ప్రపంచవ్యాప్తంగా విడుదలయ్యే అవకాశం ఉంది.

## కాశీ అనుభవాలపై నటుడు ఆర్య సంచలన వ్యాఖ్యలు

### సాధువుల వేషంలో క్రిమినల్స్ ఉన్నారంటూ కామెంట్



తమిళ్‌తో పాటు తెలుగులోనూ హీరోగా, విలన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు ఆర్య తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. త్వరలో విడుదల కానున్న తన కొత్త చిత్రం 'మిస్టర్ ఎక్స్' ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా ప్రారంభమయ్యాయి. తన కెరీర్ ప్రారంభంలో చేసిన నేనే దేవుడ్ని సినిమా షూటింగ్ సందర్భంగా ఎదురైన అనుభవాలను ఆర్య గుర్తు చేసుకున్నారు. ఈ సినిమా కోసం వారణాసి (కాశీ)లో కొంతకాలం షూటింగ్ జరిపామని, అక్కడ నిజమైన సాధువులతో పాటు నకిలీ వ్యక్తులు కూడా ఉన్నారని తెలిపారు. ఆర్య మాట్లాడుతూ.. కాశీలో ఉన్న సాధువుల్లో చాలా మంది నిజాయితీ గలవాళ్లే. కానీ కొంతమంది మాత్రం సాధువుల వేషంలో క్రిమినల్స్‌గా ఉంటారు. వాళ్లకు ఎలాంటి గుర్తింపు పత్రాలు ఉండవు. పేరు అడిగినా 'స్వామి' అని మాత్రమే చెబుతారు. కొంతకాలం అక్కడ దాక్కొని తర్వాత వెళ్లిపోతారు" అని చెప్పారు అంతేకాకుండా కుంభమేళా సందర్భంగా కూడా ఇలాంటి సంఘటనలు జరిగే అవకాశముందని ఆర్య వెల్లడించారు. "మేము కుంభమేళా షూటింగ్‌కు వెళ్లినప్పుడు పోలీసులు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొంతమంది సాధువుల వేషంలో ఆయుధాలు కూడా కలిగి ఉంటారని చెప్పారు అని ఆయన పేర్కొన్నారు. ఆర్య చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొంతమంది ఆయన మాటలకు మద్దతు తెలుపుతూ, వాస్తవ పరిస్థితులను వెల్లడించారని అంటుండగా... మరికొందరు మాత్రం ఇలాంటి వ్యాఖ్యలు మతపరమైన భావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని విమర్శిస్తున్నారు.ఏదేమైనా, ఒక ప్రముఖ నటుడు ఇలాంటి విషయాలపై బహిరంగంగా మాట్లాడడం చర్చనీయాంశంగా మారింది. ఇది నిజంగా పరిస్థితులని ఉద్దేశించి చెప్పడమా ? లేక అతిశయోక్తి వ్యాఖ్యలా? అనే దానిపై ప్రస్తుతం నెటిజన్ల మధ్య తీవ్ర చర్చ కొనసాగుతోంది.



## ఎస్క్వైర్ ఇండియా కవర్ పేజ్‌పై రామ్ చరణ్ మెరుపులు.. గ్లోబల్ స్థాయిలో అరుదైన గుర్తింపు!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ మరోసారి అంతర్జాతీయ వేదికపై తన ముద్ర వేసుకున్నారు. ప్రముఖ అంతర్జాతీయ మ్యాగజైన్ ఎస్క్వైర్ ఇండియా ఏప్రిల్ ఎడిషన్ కవర్ పేజీపై ఆయన దర్శనమిచ్చారు. దుబాయ్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన ఈ ఫోటోషూట్‌లో రామ్ చరణ్ స్టైలిష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే గ్లోబల్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న చరణ్... ఈ కవర్ ఫీచర్‌తో మరో మైలురాయిని అందుకున్నారు. గతంలో జూనియర్ ఎన్టీఆర్ కూడా ఇదే మ్యాగజైన్ కవర్‌పై కనిపించగా, ఇప్పుడు ఆ ఘనత సాధించిన రెండో తెలుగు హీరోగా రామ్ చరణ్ నిలిచారు. దీంతో మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫోటోషూట్‌లో చరణ్ స్టైలింగ్, ప్రెజెన్స్ అంతర్జాతీయ ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండటంతో, ఆయన గ్లోబల్ అప్పీల్ మరింత బలపడిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అభిమానులు ఆయన పూర్తి ఇంటర్వ్యూకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న 'పెద్ది' చిత్రంతో బిజీగా ఉన్నారు. ఈ సినిమా షూటింగ్ దాదాపు పూర్తయ్యింది. ఒక పాట మినహా మిగిలిన భాగాలన్నీ కంప్లీట్ కాగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు యూట్యూబ్‌లో భారీ వ్యూస్ సాధించి మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. బుచ్చిబాబు స్టైల్ ఎమోషన్స్, చరణ్ మేకోవర్ కలిసి ఈ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఒకవైపు అంతర్జాతీయ మ్యాగజైన్ కవర్‌పై మెరుస్తూ, మరోవైపు క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్న రామ్ చరణ్... ఈ ఏప్రిల్‌లో అభిమానులకు డబుల్ ట్రీట్ అందిస్తున్నాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## గోపీచంద్ 'భరతవర్ష' గ్లింప్స్ విడుదల..

### యోధుడిగా అదిరిపోయే లుక్, దేశభక్తి కథపై అంచనాలు పీక్స్!



యాక్షన్ హీరో గోపీచంద్ మరో భారీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వరుస ఫ్లాప్స్ తర్వాత సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఈసారి పూర్తిగా భిన్నమైన కథతో 'భరతవర్ష' అనే పవర్‌ఫుల్ టైటిల్‌తో కొత్త సినిమాను ప్రకటించారు. టైటిల్ గ్లింప్స్ విడుదలయ్యాక సినిమా పై ఒక్కసారిగా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. తాజాగా విడుదలైన గ్లింప్స్ వీడియోలో గోపీచంద్ యోధుడిగా కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. శత్రువులను ధైర్యంగా ఎదుర్కొంటూ యుద్ధరంగంలో విరుచుకుపడే సన్నివేశాలు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, యాక్షన్ ఎలిమెంట్స్ అన్నీ కలిసి సినిమా గ్రాండ్‌గా ఉండబోతుందనే సంకేతాలు ఇస్తున్నాయి. 'భరతవర్ష' అనే టైటిల్‌కు కూడా ప్రత్యేకమైన అర్థం ఉంది. పురాణాల ప్రకారం భరతవర్షం అంటే హిమాలయాల నుంచి సముద్రం వరకు విస్తరించిన అఖండ భారతదేశాన్ని సూచిస్తుంది. చక్రవర్తి భరతుడి పేరుమీదుగా ఈ పేరు వచ్చినట్లు చరిత్ర చెబుతుంది. ఈ నేపథ్యంలో సినిమా దేశభక్తి, చరిత్ర, మైథాలజీ అంశాలను మేళవించి రూపొందుతున్నట్టు తెలుస్తోంది. ఇండిపెండెన్స్‌కు ముందు జరిగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. కథలో మైథాలజీ టచ్ కూడా ఉండే అవకాశం ఉందని సమాచారం. ఈ కలయికతో సినిమా మరింత ఆసక్తికరంగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో గోపీచంద్ సరసన రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందట. టెక్నికల్‌గా హై స్టాండర్డ్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నారని, మేకర్స్ ఎక్కడా రాజీ పడటం లేదని తెలుస్తోంది. గోపీచంద్ కెరీర్‌లో ఇది ఒక టర్నింగ్ పాయింట్ మూవీ అవుతుందా అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఇప్పటివరకు వచ్చిన గ్లింప్స్, టైటిల్ ప్రభావం చూస్తే 'భరతవర్ష'తో ఆయన బలమైన కంబ్యాక్ ఇవ్వడం ఖాయం అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సినిమా విడుదల తేదీపై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.



## ఎన్నాళ్లీ సింగిల్ బతుకు? క్లారిటీ ఇచ్చిన రామ్

తెలుగు హీరోల్లో బ్యాచిలర్స్ అనుకున్న వాళ్లకు కూడా ఒక్కొక్కళ్లకు పెళ్లిళ్లు అయిపోతున్నాయి. ప్రస్తుతం చూసుకుంటే ప్రభాస్, రామ్, సాయిధరమ్ తేజ్ లాంటి కొందరు మాత్రమే ఇంకా సింగిల్‌గా ఉన్నారు. వీళ్లలో ప్రభాస్ చేసుకుంటాడా అంటే సందేహమే. సాయిధరమ్ తేజ్ మాత్రం ఈ ఏడాదో వచ్చే ఏడాదో శుభవార్త చెప్పేలా ఉన్నాడు. రామ్ మాత్రం ఇప్పుడు తన సింగిల్ స్టేటస్, పెళ్లి వాటిపై పరోక్షంగా క్లారిటీ ఇచ్చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ విషయమై స్పందించాడు. 'చిన్నప్పటి నుంచి నేను ఒంటరిగా ఉండటం అలవాటుపడ్డా. ఖాళీ టైంని ఒక్కడినే ఆస్వాదిస్తుంటా. స్నేహితులు, మిగతా వాళ్లతో గడపటం ఇష్టమే ?కానీ నాకోసం నేను టైమ్ కేటాయించుకోవడంలో ఆనందముంది. ఆ ఏకాంతం నాకు ఎంతో రిలాక్స్‌గా అనిపిస్తుంది. ఎవరైనా నా జీవితంలోకి వస్తే వాళ్లతో సమయం గడిపేందుకు సిద్ధమే. రాకపోయినా ఒంటరిగా సంతోషంగా ఉంటాను. ఇదేదో కావాలని తీసుకున్న నిర్ణయమైతే కాదు' అని రామ్ చెప్పుకొచ్చాడు. రామ్ మాటల బట్టి చూస్తుంటే జీవితాంతం సింగిల్‌గానే ఉండిపోతాడేమో అనిపిస్తుంది. ఇతడి గత సినిమా 'ఆంధ్ర కింగ్ తాలుకా' టైంలో హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేతో డేటింగ్ రూమర్స్ వచ్చాయి. ఇప్పుడు రామ్ మాటల బట్టి చూస్తుంటే అవన్నీ ప్రమోషన్స్ కోసం సృష్టించినట్లే అనిపిస్తున్నాయి. ఇకపోతే ఇండస్ట్రీలో వందలాది మందితో పనిచేయడం గురించి మాట్లాడుతూ.. అది తప్పదని చెబుతూనే, అందరి మధ్య కూడా తనకంటూ ఓ ప్రత్యేక ప్రపంచాన్ని నిర్మించుకున్నానని చెప్పుకొచ్చాడు. లాక్‌డౌన్‌లో ఏడాదిన్నర పాటు ఒంటరిగానే బతికానని గుర్తుచేసుకున్నాడు.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.